సంపుటం 11 సంచిక 285 100953 స్థాపితం 1925 రిజిష్టరు నం 45

గోలకొండపత్రిక

27-10-1958 హైదరాబాద్ సోమవారం 100953 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ. 4 పేజీలు 7 నయాపైసలు

నెహ్రూను అడ్డదలిచిన నిజాంభవనపు కావలాదారు బర్తరఫ్

హైదరాబాద్, అక్టో 23: నిన్న అలిఘర్ సర్కిల్ ప్రాంతంలో రోడ్డు కడ్డంగా కూర్చొని ప్రధాని నెహ్రూ కారుగాపి ఆయనను కలవదలిచి తుదకు అరెస్టయిన నిజాం ప్రాసాదపు కావలాదారును యీవేళ ప్రాసాదపు అధికారులు బర్తరఫ్ చేశారు. ఆతనిపేరు కరణ సింగ్ కాదనీ చరణ సింగనీ తెలుస్తున్నది.

ఆ నిజాం భవనపు కావలాదారు అక్టోబరు 29 నుండి సెలవుమీద ఉన్నాడు. (ఎ. ఎన్. ఎస్)

భూసంస్కరణలపై నెహ్రూ జోక్యానికి అభ్యర్థన

హైద్రాబాద్, అక్టో 26: ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల ప్రచారక సమితి వారు యీవేళ ప్రధాని నెహ్రూకు ఒక మెమోరాండం సమర్పిస్తూ రాష్ట్రప్రభుత్వం తలపెట్టినబిల్లు ఉపసంహరింపబడి హైద్రాబాద్ శాసనాన్నే ఆంధ్రకు విస్తరించేట్లు చూడాలని అభ్యర్థించారు. సర్వోదయ కార్యకర్తలు విజయవాడ గోష్ఠిలో యీ సమితిని ఏర్పాటుచేశారు.

అప్పట్లో ప్లానింగ్ కమిషన్ నిర్ణయించినరూ 8600 సీలింగ్ (హైద్రాబాద్ చట్టం) ఆంధ్రకు విస్తరింప జేయడానికై నెహ్రూ జోక్యాన్ని యీ సమితినేడు కోరింది. (ఎ. ఎన్ ఎస్)

ముఠాతత్వం, గుత్తాధికారవ్యామోహాలకు ఎ.ఐ.సి.సి. వైముఖ్యం

కాంగ్రెసుసంస్థపటిష్ఠతకై సేవాభావాన్ని పెంపొందించుకోవాలని నాయకుల ఉద్బోధ

ఆహారోత్పత్తి వ్యవహారాల ఉపసంఘం

ఆంధ్రప్రదేశ్‌నుండి శ్రీ అల్లూరిసత్యనారాయణ రాజుకు ప్రాతినిధ్యం; శ్రీ ధేబర్ నియామకం

హైద్రాబాద్, అక్టో 26

దేశంలో వ్యావసాయికోత్పత్తి వ్యవహారాలను భూకమతాల స్థిరీకరణతోసహా పునర్వ్యవస్థీకరణను గురించి సవివరంగా పరిశీలించి నివేదించేందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్ నేడు 15మంది గల ఉప సంఘాన్ని ప్రకటించారు.

నిన్న అఖిల భారత కాంగ్రెసు సంఘం కావించిన తీర్మానం ప్రకారం యీ ఉపసంఘ నియామకం జరిగింది. ఈ ఉపసంఘం జనవరిలో జరగే కాంగ్రెసు మహాసభల్లో చర్చించబడేందుకు అనువుగా వివరాత్మకమైన నివేదికను అందజేస్తుంది.

శ్రీ ధేబర్ నేడు ప్రకటించిన ఉపసంఘంలో యీ దిగువవారున్నారు: కేంద్రాహారమంత్రి శ్రీ ఎ. పి. జైన్, ఎస్.కె. మెహతా, బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చ్యవన్, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప సింగ్ కైరాన్, శ్రీ వి. సి. సేన్, మద్రాసుమంత్రి శ్రీ సి.సుబ్రహ్మణ్యం (ఈయన సవరణ ప్రకారమే యీఉపసంఘం ఏర్పాటయింది) శ్రీ ఎస్. ఎస్. మిశ్రా, ఉపాధ్యాయ, హెచ్. ఎం. చౌదరి, శ్రీ వి. ఎల్. మెహతా, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ ఎస్. నిజలింగప్ప, శ్రీ పి. టి. చాకో, శ్రీ శాకర్‌మల్ జైన్ (కన్వీనర్)

మరో కమిటీ ఏర్పాటు

ఈవేళ శ్రీ శ్యామనందన మిశ్రా ప్రతిపాదించిన ఒక అనధికార తీర్మానాన్ని ఎ. ఐ. సి.సి ఆమోదించడంతో తృతీయ పంచవర్ష ప్రణాళిక సమయంలో సాధించవలసిన సాంఘికార్థిక లక్ష్యాలను పేర్కొని నిర్దిష్టపరిచేందుకొక ఉపసంఘాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు నియమించారు- దీనిలో 15 గురు సభ్యులుంటారు. శ్రీ ధేబర్ అధ్యక్షులుగా ఉంటారు.

(యు. పి. ఐ.)

ఉర్దూలో ప్రాంతీయ వార్తలు

హైద్రాబాద్, అక్టో 26

హైద్రాబాద్ నగర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి కె. ఎల్. మహేంద్ర హైద్రాబాద్ రేడియో కేంద్రంనుండి ఉర్దూలో ప్రాంతీయ వార్తలు ప్రసారం చేయబడాలనే తమ విజ్ఞప్తిని పునరుద్ఘాటించారు.

అపారమానవశక్తి వినియోగమే మన ప్రణాళికల పరమార్థం

దేశీయావసరాలదృష్టితో నిపుణులుఆలోచించాలని ప్రధానినెహ్రూ అభిభాషణ

(మా ప్రత్యేక విలేఖరి)

ప్రకాశంనగర్, అక్టో 26

నేటి సాయంత్రము ఎ.ఐ.సి.సి. కడపటిరోజు సమావేశంలో ప్రధాని శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ భారతదేశ ప్రణాళికా రచనలో ముఖ్యాంశాలైన అపారమానవశక్తికి తగుప్రాముఖ్య కల్పన దేశసంపద, పరిస్థితుల కనుగుణముగా దేశాభివృద్ధి సాధనలను గమనించాలని కోరారు.

ప్లానింగుపట్ల తానుచూపే ప్రాముఖ్యాన్ని వివరిస్తూ శ్రీ నెహ్రూ ప్లానింగువల్ల కేవలం ప్రాజెక్టులు, పాఠశాలలు యిత్యాది నిర్మాణాలు కాకుండా సక్రమంగా పరిశీలించితే మన దేశములోని మానవసంపత్తిని వినియోగించుటకు మహత్తర అవకాశము లభిస్తున్నదని గమనించాలనీ మానవ సంపదనే నిజమైన ధనసంపదగా భావిస్తున్నాననీ పేర్కొన్నారు. పారిశ్రామికాభివృద్ధి చెందిన దేశములకు, బడుగు రాజ్యములకు ఆర్థికవ్యవస్థలో భేదము పెట్టబడులకు మిగులు - కొరత అన్న విషయమే. దీనితో ధనిక రాజ్యాలు అత్యధిక ఐశ్వర్యవంతము కావడం, బీదరాజ్యాలు యింకను దారిద్ర్య స్థితిలోనికి రావడం జరుగుతున్నట్లాయన అన్నారు.

అవసరాలు - ప్లానింగు

దేశము ఉజ్జ్వల భవిష్యత్తుకు పెట్టుబడి - నిర్మాణం అవసరము. మన దేశంలోని మానవసంపత్తి వినియోగం వల్ల నిరుద్యోగులైన కోట్లాది ప్రజలకు ఆర్థికావకాశములు కలుగుతాయి. దేశము పారిశ్రామికాభివృద్ధిలో సామాన్య ప్రజలు వినియోగించు జీవితావసరములైన ఆహారము, వస్త్రములు మొదలైనవి ప్రప్రథమున ప్రాముఖ్యము వహిస్తాయి. పిమ్మట యంత్రముల నిర్మాణము ప్రధాన స్థానం పొందుతుంది. ఇనుము, ఉక్కు నేటి పారిశ్రామికాభివృద్ధికి ప్రాతిపదికావసరములు. వీని సంబంధమైన పరిశ్రమలు నిర్వహించుటకు అధిక సంఖ్యలో సాంకేతిక నిపుణులు అవసరం. అందుచే ప్లానింగ్‌లో భవిష్యత్తు అంచనాలను సరిగ యోచించుట ముఖ్యం. మన రాజ్యాంగంలో 6 నుండి 14 సంవత్సరముల వయసు గలవారిని నిర్బంధముగ విద్యనొసంగుటకు నిర్దేశించాం. అయితే, యీ విద్యా నిర్వహణ కవసరమైన మిలియనుల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామక మెంతయో క్లిష్టమైన సమస్య. మన దేశానికి అవసరమైన ప్రత్యేక విషయాలందు నిపుణులు, సాంకేతిక వైజ్ఞానికులు కోరినంతనే లభింపజాలరు. ఈ అంశముల దృష్ట్యా ప్లానింగును సరియైన దృక్పథముతో సమగ్రంగా అర్థం చేసుకోవడము వాంఛనీయము అని ప్రధాని నెహ్రూ అభ్యర్థించారు. ప్లానింగు దేశములోని అన్ని రంగముల కార్యకలాపాలను సమన్వయపరచి, సంధించునదిగా ఉన్నప్పుడే వాస్తవ స్వరూపము దాల్చగలదని ఆయన పేర్కొన్నారు.

మానవుల ఆలోచనలు, క్రియలు కాలము మారుకొలదీ భిన్న స్వరూపములు తాల్చుతాయంటూ శ్రీ నెహ్రూ వ్యక్తులననుసరించిగాక, సమష్టి నిర్వహణననుసరించి విధానములు, ఫలితములు నిర్ణయింపవీలు ఉన్నదన్నారు. మన ప్రణాళికలు యేదో వేడుకగా తయారు చేయబడక, దేశములోని ప్రత్యేక పరిస్థితులను అంచనా చేసి సిద్ధము చేయబడుటచే కాంగ్రెసు సంస్థ యీ ప్రణాళికాంశములను ప్రజానీకమునకు అందచేయుట కర్తవ్యమైయున్నదని ఆయన ఉద్బోధించారు. రష్యా, జర్మను దేశములు ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరము సర్వనాశనము నుండి బయటపడి, పునర్నిర్మించుకొనుటకు కారణము హరి భిన్న భిన్న ఆర్థిక వ్యవస్థలు కాక, ఆయా దేశములలో అభివృద్ధిచెందియున్న సాంకేతికవైజ్ఞానము, ప్రజలసహజ కృషి ముఖ్యాంశములనిగుర్తించాలని ఆయన కోరారు. శాస్త్ర రంగములో అత్యంత ప్రగతిని సాధించిన దేశాలనుండి వాటి ఆర్థిక వ్యవస్థ ఎట్టిదైనా మనము నేర్చుకొనవలసిన పాఠాలు నేర్చుకోవలసిన దేనని వైనాము ఆయన ఉదాహరించారు. సత్యాంశములను మరుగుపరిచే నినాద ప్రవృత్తి పనికిరాదని ఆయనన్నారు.

దేశీయ దృష్టి అవసరం

పాశ్చాత్యదేశములకు మన యువకులు వివిధ విషయములందు విజ్ఞానార్జనంపొందినమాత్రానమన దేశావసరములకుఉపయుక్తం కాజాలదు. హిందూదేశ పరిస్థితులనుకూడా అవగాహన చేసికొన్న యెడలనే ఆ వైదేశిక యాత్రలు ఫలవంతంకాగలవు ముఖ్యముగా మనవారు సేవాగ్రామమున్నగు చోట్లకు వెళ్ళాలి. ఇంతమటుకు మన శాస్త్రవేత్తలు, ఆర్థికవేత్తలు యితర దేశముల దృష్ట్యా ఆలోచించుచుండుట చేతనే, దేశావసరముల కనుగుణ్యంగా వారు పాత్ర వహింపలేకపోతున్నారు అని ఆయన హెచ్చరించారు. ఉన్న ప్రకృతి సంపద, సాధనముల మానవ సంపదలను గణనకు తీసికొని భవిష్యత్ స్వరూపమును నిర్ణయింపవలసిన ఆవశ్యకతను పేర్కొంటూ శ్రీ నెహ్రూ 4వ ప్రణాళికనుకూడ ఇప్పుడే దృష్టియందుంచుకొనునంత మేరవరకు మనఆలోచనా సరణి ఉండాలన్నారు నూతనమైన, సాహసవంతమైన విప్లవాత్మక కాలములో జీవిస్తున్న మనం భారతదేశ నిర్మాణమునకై ద్విగుణీకృతోత్సాహమును ప్రదర్శింపవలసినఅవసరాన్ని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

లఘు పరిశ్రమలకు అధిక ప్రాధాన్యం

నేటి ఉదయం జరిగిన అఖిలభారత కాంగ్రెస్ కమిటి రహస్య సమావేశంలో ప్రధాని నెహ్రూ దేశవ్యాప్తముగా లఘు పరిశ్రమల స్థాపనకు ఎక్కువ ప్రాధాన్యమివ్వాలని అభిప్రాయపడినటులు తెలుస్తున్నది. భారీ పరిశ్రమలవల్ల కొద్దిమందికి మాత్రమే ఉద్యోగావకాశాలు లభించగలవని అందువల్ల కుటీర పరిశ్రమల రంగములో లఘు పరిశ్రమలకు యెక్కువ ప్రోత్సాహాన్ని యివ్వడం తగునని వీరన్నారు

భారత సాంఘికసేవాసంస్థ హైదరాబాద్ శాఖ నిర్వహిస్తున్న టోలిచౌకి లోని ఆరామ్ ఘర్‌ను నేటి ఉదయము ప్రధాని నెహ్రూ సందర్శించారు. ఇందు వికలాంగులను 42 గురు పురుషులు, 48మంది స్త్రీలు, కొందరు పిల్లలు ఉన్నారు. ప్రధాని వెంట ఈ కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. సంజీవరెడ్డి, సహకార మంత్రి మెహదీ నవాజ్ జంగ్, శ్రీమతి రోడా మిస్ట్రీ, జానకిప్రసాద్ మున్నగువారు వచ్చారు.

బొంబాయిరాష్ట్రానికిఒకే పి.సి.సి.

ఏర్పాటును అనుకూలిస్తూ కాంగ్రెసు నియమావళి సవరణకు ఎ. ఐ. సి. సి. ఆమోదం

ద్విభాషా బొంబాయి రాష్ట్ర నిర్మాణం సక్రమమే: శ్రీ నెహ్రూ

ప్రకాశంనగర్, అక్టోబర్ 26

ద్విభాషా బొంబాయి రాష్ట్రాన్ని ఏకంతకూ కలిపి ప్రస్తుతం ఉన్న బొంబాయి, మహారాష్ట్ర, గుజరాత్, నాగపూర్, విదర్భ పి. సి. సి. లను లీనీకరిస్తూ ఒకే ప్రదేశ్ కాంగ్రెసు కమిటీని ఏర్పాటుచేయడానికిఅనువుగా పార్టీనియమావళిని సవరించి ఎ. ఐ. సి.సి. నేడు తీర్మానించింది. గత రెండేళ్లుగా ద్విభాషా బొంబాయి రాష్ట్రం అస్తిత్వాన్ని గమనిస్తే ద్విభాషా బొంబాయి రాష్ట్ర నిర్మాణాన్ని గూర్చి పార్లమెంటు తీసుకున్న నిర్ణయం సక్రమమైనదేనని ఋజువవుతున్నదని ప్రధాని శ్రీ నెహ్రూ చర్చలో జోక్యం కల్గించు ని ప్రకటించారు.

కాంగ్రెసు నియమావళికి బొంబాయి పి. సి. సి. ఏర్పాటును గురించిన సవరణ కేంద్ర మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ (మాజీ బి. పి. సి. సి. అధ్యక్షుడు) ప్రతిపాదించారు. దాన్ని మాజీ కేంద్ర కార్మిక మంత్రి శ్రీ ఖండూభాయ్ దేశాయి బలపరిచారు శ్రీ ఎం. రాజగోపాలన్ (మద్రాసు) మాత్రం వ్యతిరేకంగా ఓటుచేశారు. శ్రీ జి. ఎస్. దేశ్‌పాండే [నాసిక్] మొదట వ్యతిరేకించినా తరువాత ఓటింగ్‌లో తటస్థంగా ఉండిపోయారు.

శ్రీ పాటిల్ ప్రసంగం

సవరణను ప్రతిపాదిస్తూ శ్రీ ఎస్. కె. పాటిల్ సామీచీన్యం దృష్ట్యా ప్రతి ప్రదేశ్ కాంగ్రెసు వ్యవస్థ ఆ పరిపాలనా పరిధికి సంబంధించి న్యాప్తమై ఉండాలనీ యీ మధ్య కాంగ్రెసులోని వ్యవహారాలు గమనించినా కూడా రాష్ట్రానికొక పి. సి. సి, ఉండడం పట్ల అనుకూల్యం గోచరిస్తున్నదనీ అన్నారు, ఒకే పరిపాలన విభాగం క్రింద వివిధ ప్రదేశ్ కమిటీలుంటే ఆయా ప్రజలమధ్య హార్దిక లీనీకరణ పొసగడం కూడా కష్టం అని శ్రీ పాటిల్ ప్రస్తావించారు. ద్విభాషా బొంబాయి రాష్ట్రాన్ని విభజింపజేయాలని యీ మధ్య తలెత్తిన కొన్ని శక్తుల ప్రయత్నాల్ని ఆయన నిరసించారు. ప్రాంత సమస్యలన్నీ త్రవ్వుకుంటూ కూచుంటే అంతం ఉండదు, ఏదీ శాశ్వత పరిష్కారం కాజాలదు కాబట్టి ప్రస్తుత ఏర్పాటు అనుసరణీయంగా ఉండాలేదా అని మాత్రమే పరిశీలించుకోవాలి, ద్విభాషా బొంబాయి రాష్ట్రం అనుసరణీయం కాని పరిస్థితులలో తప్ప యీ ఏర్పాటును తిరిగి త్రవ్వడం నాకిష్టంలేదు అని శ్రీ పాటిల్ ప్రకటించారు.

శ్రీ జి. ఎస్. దేశ్‌పాండే (నాసిక్) సవరణను వ్యతిరేకిస్తూ యీసమస్యపై ప్రజాందోళనను గమనించాలనీ పార్లమెంటు తీసుకున్న నిర్ణయం ఒక్క కమ్యూనిస్టులుతప్ప మిగిలిన అన్ని పార్టీలవారి ఒప్పందంతోనే అన్నమాట నిజమైన ఇతర పక్షాలు సూచించిన తరువాతనే కాంగ్రెసు పార్టీ ఆలోచించిందనీ అయినా యీ మధ్య ఎన్నికలలో కాంగ్రెసు ఓడిపోతూ వచ్చిన ఫలితాల్ని నిష్పక్షపాతంగా జమాఖర్చులువేసి చూసుకోడం మంచిదనీ అన్నారు. బొంబాయి అసెంబ్లీలో మహారాష్ట్రనుండిగల 195 సీట్లలో 102 సీట్లు కాంగ్రెసు కోల్పోయింది, మరో ఉప ఎన్నికలలో కూడా పరాజయం లభించిందని యీ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఒకే పి. సి. సి. ఉండాలనుకొంటున్నప్పుడు మళ్ళీ ప్రాంతీయ కాంగ్రెసు కమిటీల ఏర్పాటు అనవసరమనికూడా ఆయన సూచించారు.

శ్రీ కె. హనుమంతయ్య సవరణను బలపరుస్తూ ఎన్నికల ఫలితాలే శాశ్వత ప్రజాభిప్రాయములుగా గమనించే అవకాశం లేదనీ ఆంధ్రలో కాంగ్రెసుఆశలు వదులుకున్న దనుకున్న స్థితినుండి గత ఎన్నికల్లో బ్రహ్మాండ విజయాలు సాధించే స్థితికి చేరుకున్నదనీ మహారాష్ట్ర సమితివారు అనుసరిస్తున్న సత్యాగ్రహ - హింసా కల్లోలాల దృష్ట్యా వచ్చే ఎన్నికల్లో సమితి అభ్యర్థులు గెలిచే నమ్మకం లేదనీ

(4 వ పేజీ చూడుడు)

చిన్న పరిశ్రమలవల్ల ద్వివిధ లాభాలు

సనత్‌నగర్ పారిశ్రామిక ఎస్టేట్‌కు ప్రారంభోత్సవంచేస్తూ కేంద్రహోంమంత్రివివరణ

హయిద్రాబాద్, అక్టోబర్ 26

దేశంలో చిన్న తరహా పరిశ్రమల ప్రోత్సహించడంవల్లనిరుద్యోగ సమస్యా పరిష్కారానికి దోహదం లభించడం మాత్రమే కాక దేశపు అవసరాలు గూడా తీర్చబడగలవని కేంద్ర హోంమంత్రి పండిత్ గోవింద వల్లభ్ పంత్ పేర్కొన్నారు.

భారీ పరిశ్రమల స్థాపనవల్ల కొన్ని క్రొత్త సమస్యలు తలెత్తుతవి. అట్టి చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటులో పొడచూపవు అని సూచించారు. నిన్న సాయంత్రం సనత్‌నగర్ పారిశ్రామిక ఎస్టేటుకు ప్రారంభోత్సవం చేస్తూవీరు.

అభివృద్ధి కార్యక్రమాల విషయములో వెనుకబడిన ప్రాంతాలకు తర్జీహ్వాలని అప్పుడే ఒక ప్రాంతము మరో ప్రాంతం మధ్యగల వ్యత్యాసం దూరం కాగలదని హోంమంత్రి అభిప్రాయ పడినారు.

పారిశ్రామిక ఎస్టేటులవల్ల కలిగే ప్రయోజనాల వివరిస్తూ ఇట్టివి నిరుద్యోగ నిర్మూలనకు పెద్ద స్థాయిలో వినిమయ వస్తువుల ఉత్పత్తికి దోహదం ఇవ్వగలవన్నారు. హైద్రాబాద్ మన దేశపు సంస్కృతి సాంప్రదాయాలకు సమూనా కేంద్రమని ఇక్కడ ఇట్టి ఎస్టేటువల్ల మంచిరకాల వస్తుసామగ్రి ఉత్పత్తి కావాలని కోరారు. దేశము స్వాతంత్ర్యం పొందినప్పటినుండి భారీ మరియు మధ్యరకం పరిశ్రమలు మాత్రమేకాక చిన్నరకం పరిశ్రమలు గూడా స్థాపించబడినవి. పరిశ్రమలకు వ్యవసాయానికిసమన్వయనును పరిపోషించాలి. వ్యవసాయానికి గూడా ఆధునికమైన యంత్రాల ఉపయోగించుకొని ఉత్పత్తిని పెంచాలి. వ్యవసాయాన్ని పరిశ్రమలను సమరీతిగా అభివృద్ధి పరచాలి. ఆంధ్రరాష్ట్రం ఆహార విషయంలో మిగులు రాష్ట్రంగా ఇతర రాష్ట్రాలకుతోడ్పడుచున్నది. ఇక్కడ అమలు జరిగే వివిధ ఇరిగేషన్ స్కీములవల్లఆహారోత్పత్తిని ఇంకా పెంచాల్సి ఉన్నది. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలు వేర్వేరుగా ఉంటే ఇంత త్వరిత గతిని అభివృద్ధి సాధ్యమయ్యేది కాదు,

విజయవంతంగా 3దినాలసమావేశాలసమాప్తి

(మా ప్రత్యేక విలేఖరి)

ప్రకాశంనగర్, అక్టో 26

మూడుదినాలుగా సాగిన అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశాలు యీ సాయింత్రం కాంగ్రెసు వ్యవస్థా వ్యవహారాలకు సంబంధించిన తీర్మానాల ఆమోదంతో ముగిశాయి. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఒక్క దఫాకు మించి కాంగ్రెసు సంఘాల అధ్యక్ష కార్యదర్శులు ఆ పదవులలో ఉండరాదని కేంద్ర రైల్వేల మంత్రి శ్రీ జగజీవనరాం ప్రతిపాదించిన తీర్మానాన్ని, ముఠా తత్వాలుపోయి క్రమశిక్షణతో మహాత్ముని ఆశయానుగుణంగా నైతికమైన నిజాయితీతో వ్యవస్థకు పరిపాలనాయంత్రాంగానికీ మధ్య సమైక్యత సాధిస్తూ కాంగ్రెసు వాదులు పనిచేయాలని నిన్న కేంద్ర హోంమంత్రి శ్రీ గోవింద వల్లభ పంత్ ప్రతిపాదించిన తీర్మానాన్ని ఎ. ఐ. సి. సి. ఆమోదించింది. బొంబాయి రాష్ట్రానికి ఒకే పి. సి. సి. ఏర్పాటును గూర్చి నియమావళి సవరణ కూడా నేడే అంగీకరింపబడింది.

నేటి కార్యక్రమము 14 భాషలలో శ్రీ వసంతరావు తుల్జాపూర్‌కర్ గీతాలాపనతో ప్రారంభోత్సవమైంది. భారత భాషా సమైక్యతను ప్రతిబింబించు యీ గీతము కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ధేబర్, ప్రేక్షకుల హర్షధ్వనుల నందుకొన్నది.

అనధికార తీర్మానాలు

అనధికార తీర్మానములు ఏకగ్రీవముగ ఆమోదింపబడిన తర్వాత, అనధికార తీర్మానముల చర్చ సమయంలో కాంగ్రెసు అధ్యక్షుని స్పష్టీకరణపైనొక్కటిఉపసంహరణజరిగినది. ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిఖలీ యీ తీర్మానములను గురించి ఒక స్పష్టీకరణ చేశారు శ్రీ శ్యామానంద్ మిశ్రా మూడవ పంచవర్ష ప్రణాళిక తీర్మానం అత్యంత ప్రాముఖ్యం వహించింది. శ్రీ లింగం, శ్రీ వి. బి రాజు యీసందర్భంలోప్రసంగించారు శ్రీ వి బి. దీనదయాళ్ నాయుడు శ్రీ రాములు వెనుకబడిన తరగతుల సంక్షేమమును గురించిన తీర్మానముపై ప్రసంగించారు. కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఎ. పి. జైన్ యీ విషయంపై వ్యాఖ్యానిస్తూ కేంద్ర ప్రభుత్వము యీ విషయముపట్ల తీసికొన్న చర్యలను వివరించారు. శ్రీ దీనదయాళ్ పంచాయతీ బోర్డులు మొదలగు స్థానికసంస్థలను పటిష్టం చేయవలసినదన్నతీర్మానముపై ప్రసంగించారు. శ్రీ పరమానంద్ పటేలు దేశంలో అప్పుడప్పుడు జరుగుచున్న పోలీసు కాల్పుల తీర్మానంపై మాట్లాడుతూ కాల్పులు జరిగినప్పుడల్లా విచారణ జరిపించుట వాంఛనీయమనీ, దాని వలన కాంగ్రెసుసంస్థ అపఖ్యాతిపాలు కాజాలదనీ పేర్కొన్నారు. కానీ యు. పి. హోంమంత్రి శ్రీ కమలాపతి, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కైలాసనాథ్ కట్జూ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ, కాల్పుల నివారణకై వర్కింగు కమిటీ మిక్కిలి యోచిస్తున్నదనీ, తగు కట్టుదిట్టముల క్రిందే తప్పనిసరి పరిస్థితులలో కాల్పులు జరుగుతున్నాయనీ పేర్కొని కాల్పులను గురియైన వారిపట్ల సానుభూతిని ప్రకటించారు. శ్రీ వరమానంద పటేలు తమ తీర్మానమును ఉపసంహరించుకొన్నారు. సమావేశాలకు అధ్యక్షత వహించిన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ తుదకు యీ మూడు దినాల కార్యక్రమము సమీక్షచేసి ముఖ్యంగా 5 తీర్మానములు ఆమోదింప బడినవనీ ఇందు నిరాయుధీకరణము, అణ్వస్త్ర పరీక్షల విరమణ, అధిక వ్యవసాయోత్పత్తి, కాంగ్రెసు సంస్థ పటిష్టత ముఖ్యమైనవనీ, నాగపూరు సెషనులో యివన్నీ సమగ్ర స్వరూపము తాల్చగలవనీ పేర్కొన్నారు.

జనసమ్మర్దం

నేటితో ఎ.ఐ.సి.సి. సమావేశాలు ముగుస్తున్నందున సాయింత్రం జనసమ్మర్దము ఎక్కువై వేలాది జనము పెండాలులోనికి బలవంతముగా ప్రోసుకొని ప్రవేశించ ప్రయత్నించుటచే, వలంటీర్లకు అలారం విజిల్ యివ్వబడింది. అయినా, వలంటీర్లు జనాన్ని అదుపులో ఉంచజాలక పోయారు. ఆఖరు తరగతిసుండి, ఎ.ఐ.సి.సి. డెలిగేట్ల ఆవరణ వరకు జనం ముందుకు చొచ్చుకుపోయారు. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ విజ్ఞాపన చేసిన తరువాత అలజడి తగ్గింది. ఈరోజు వేదికపై ప్రత్యేకముగ కనబడినవారిలో మాజీ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఒకరు. అయన కొంతసేపు శ్రీ కైలాసనాథ్ కట్జూతో, ప్రధాని నెహ్రూతో సంభాషణలు జరిపారు

కాంగ్రెసులో పదవుల గుత్తాధికారం కూడదు

ఈవేళ శ్రీ జగజీవనరాం ప్రతిపాదించిన తీర్మానంమీద ప్రధాని శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ చాలాదినాలుగా తాను కాంగ్రెసులో పదవుల గుత్తాధికార విధానం కూడదంటూ వచ్చానని చెప్పారు. ప్రజాస్వామ్యములో కొన్ని ప్రమాదాలు కూడా ఉన్నాయి వాటిని మనం పరిహరించుకుంటూపోవాలి. ప్రజాస్వామ్యము సుప్రతిష్ఠితమైన అమెరికాలోనే ఫీఫ్ ఎగ్జిక్యూటివ్ రెండేళ్ళకన్న ఎక్కువ కాలం పదవిలో ఉండరాదని నియమం ఉందని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. యు. పి. లో కాంగ్రెసు యీ నియమాన్నే విజయవంతంగా అమలు జరుపుతున్నదంటూ ఆయన కాంగ్రెసు సంఘాల అధ్యక్షులు పెద్దయజమానులైనట్లుగా చూడబడడం ప్రజాస్వామ్యానుకూల పద్ధతి కాదనీ గుజరాత్, బెంగాల్ తదితర కొన్ని ప్రాంతాల్లో తామే ఇతరులకు అవకాశం ఇవ్వకుండా పి- సి- సి అధ్యక్ష పదవికి తాము గుత్తాధికారులుగా వ్యవహరించడం ఉందనీ ఈతీరు పనికి రాదనీ హెచ్చరించారు. కాంగ్రెసు అధ్యక్షుని విషయంలో దేశక్షేమం, సంస్థ క్షేమాల దృష్ట్యా ఈ నియమం కొంత సడలింపబడాలనీ శ్రీ ధేబర్ మన తమ రాజీనామా తలంపు ఉపసంహరించుకోవాలని కోరాలనీకూడా శ్రీ నెహ్రూ అన్నారు.

ఇలా నియమం పెట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమంటూ శ్రీమతి వైయశోదారెడ్డి మాత్రం తీర్మానాన్ని వ్యతిరేకించారు. ప్రధాని ప్రసంగానంతరం తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

కాంగ్రెసు సంస్థను పటిష్టపరిచే తీర్మానంపై చర్చలు

కాంగ్రెసు వ్యవస్థను పటిష్టము చేయడాన్ని గూర్చి నిన్న శ్రీ గోవింద వల్లభ పంత్ ప్రతిపాదించిన తీర్మానంమీద చర్చ నేడు కొనసాగింది. డా॥ సన్యాల్ (బెంగాల్) తీర్మానాంశాల్ని కొన్నింటిని వ్యతిరేకిస్తూ మండల కాంగ్రెసు కమిటీలు సంతృప్తికరముగ పని చేయుచున్నవని అప్పుడే ప్రశంసిస్తూ మాట్లాడడం తీర్మానించడం తగదన్నారు, కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలనాయన విమర్శిస్తూ బ్లాకు అభివృద్ధి గ్రామాలలో ఉద్యోగుల వాతావరణమే కాని ప్రజల ఉత్సాహము శూన్యమనీ, కోట్లాది ఖర్చు చేసినప్పుడు ప్రజలకు ప్రాముఖ్యమివ్వడం అవసరమనీ సూచించారు. అధికారులలో అవినీతి, కాంగ్రెసులోని గ్రూపులను ఆయన విమర్శించారు- రాజస్థాన్ ప్రతినిధి శ్రీ మోహన్ రాజు తన ప్రసంగములో కాంగ్రెసు సంస్థను పటిష్టము చేయుటకు మండల కమిటీల్ని నిర్మాణ కార్యక్రమ వేదికలుగా తయారు చేయాలన్నారు- రాజస్థాన్ మండల్ కాంగ్రెసు కమిటీలు సాధించిన విజయాలను ఆయన నివేదించారు. కాంగ్రెసులో నిర్మాణాత్మక కార్యకర్తలు అధికము కావాలనీ, కాంగ్రెసువాదులు ఆత్మపరిశోధన చేసుకోవాలనీ ఆయన కోరారు. బొంబాయి ప్రతినిధి శ్రీ భాసూశంకర్ కాంగ్రెసు కమిటీల ఎన్నికలందు అన్ని దశలలో పని చేసినవారే యెన్నుకొనబడవలెనని అభిప్రాయం వెల్లడించారు. శ్రీ లక్ష్మీనరసింహారావు (కరీంనగర్) కాంగ్రెసులో వ్యక్తులు మంత్రిపదవులకోసమే అందోళన చేస్తుండడము గర్హనీయమన్నారు. అధికారవ్యామోహమునువిడనాడుటకు మార్గములను అన్వేషించాలని కోరుతూ, ఆయన అవిశ్వాస తీర్మానాలకు అనుమతించరాదని సూచించారు. శ్రీ అల్లూరి బాపినీడు (ఆంధ్ర) కాంగ్రెసు సంస్థ వివిధ రాష్ట్రములలో ప్రభుత్వములను నిర్వహిస్తున్నందున నిర్వీర్యమైనదనీ, మండల్, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో స్వతంత్రముగా తగిన అధికారముతో పనిచేయవలెననీ అన్నారు. పేషకులు, ప్రతినిధులు యీ ప్రసంగంపట్ల అసమ్మతిసూచకంగా కరతాళాలు చేయడముతో శ్రీ ధేబర్ కలిపించుకోగా, ఆయన ప్రసంగాన్ని నిలుపు చేశారు. శ్రీమతి హజారికా భారతదేశ గ్రామాలలో ప్రజల హీనస్థితిని తమ పర్యటనల దృష్ట్యా వివరించి, గ్రామాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించవలెనని కోరారు. గ్రామాల్లో కాంగ్రెసు కార్యకర్తలకు పరిపాలనా విషయిక సహాయాన్నిఆమె అర్థించారు. పిమ్మట తీర్మానము ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

శ్రీ వి బి. రాజు ప్రస[illegible]

ఎ. ఐ. సి. సి సెషను ముగింపు సమావేశములలో అధికార తీర్మానాలపై చర్చలో ఆంధ్ర ప్రదేశ్

[4 వ పేజీ చూడుడు]

నవీన స్టాకు వచ్చినది.
ధర్మవరం, కంచి మరియు ఇతర
చేనేత చీరెలు
ప్రఖ్యాతివహించిన కేంద్రమునకు ఒక పర్యాయము
దయచేయండి.
వస్త్రములు అండ్ స్టేన్‌లెస్ స్టీల్ పాత్రలు.
శ్రీ గజానన్ స్టోర్స్
సుల్తాన్ బజార్ (కాస్) హై

ఉన్నవవారికి స్మృత్యంజలి:

లక్ష్మీనారాయణ పంతులుగారి అడుగుజాడల్లో

శ్రీమతిపి. లలితాదేవి

అది 1927 వసంతవత్సరం జూన్ నెల. శ్రీ శారదానికేతనం నూత్న యౌవనదశలో అడుగు బెట్టింది. ఆ అందానికి ఆకర్షింపబడిన వాళ్ళలో నేనూ ఒకదాన్ని. నా నివాసమైన పరంగల్లునుంచి గుంటూరు ఖయలుదేరాను చదువుకోవడానికి. నాతండ్రిగూడా నా వెంట ఉన్నారు. ఆరోజుల్లో సంఘసంస్కరణోద్దేశంతో స్థాపించిన సంస్థ- వీరేశలింగంగారి అనాథ శరణాలయం తర్వాత మన ఆంధ్రదేశంలో అదొకటిగా ఉండేది. నికేతనం చేరుకున్నాను. చిన్నవయస్సు క్రొత్త పదేశం, అన్నీ కొత్తమొఖాలే. అందులో ముఖ్యంగా హాస్టల్లోచేరడానికివచ్చానుగనుక ఇంకా భయం ఆవరించింది నన్ను అక్కడ సరస్వతి చతుర్ముఖుల్లాగా వృద్ధ దంపతులైన శ్రీ లక్ష్మీబాయమ్మగారు, లక్ష్మీనారాయణ పంతులుగారు దర్శనమిచ్చారు. వారిద్దరూ గూడా వాత్సల్యామృతం గురిపించి అప్యాయంగా దగ్గరికి తీసుకున్నారు. ఆదరించారు. నేను నికేతనవిద్యార్థినైనాను. అప్పటినుంచీ అవిచ్ఛిన్నంగా 13 సంవత్సరాలు గురుకులవాసం చేశాను. ఆ దంపతుల అడుగుజాడల్లో- ఆదర్శాలలో శాంతిమయ జీవనం గడిపాను. అది గురుకుల వాసమే అయినా నాకలా అనిపించలేదు. ఇంటికి వెళ్ళాలని అనిపించేదే గాదు. విచారాలకూ- వికారాలకూఅందని ఆనందమయ సన్నివేశం అది ఆ జీవితం యిప్పటికీ శరీరానికి పులకరింపునిస్తుంది. పూర్వకాలంలో ఆశ్రమాలుంటాయని కావ్యాలలో చదివాము కాని ప్రత్యక్షంగా యెక్కడా చూడలేదు. ఆ పద్ధతిలోనే కణ్వాశ్రమంతో తులదూగగల సంస్థ ఆరోజుల్లో అదొక్కటే అనిపించింది. మాకు దేనికీ లోటులేదు. మాచదువులు వేరు- సంసారవేరు- ఆర్థికమైన ఒత్తిడిలేదు. ఆడంబరాలకు అవకాశంలేదు. అందుకే అడవిపువ్వుల్లాగా నిత్యందరహితమైన జీవితాన్ని గడిపాము అదంపతుల ఆశీస్సులనేచల్లని వృక్షచ్ఛాయలో.

బాబుగారు- అమ్మగారు అనే వీ నికేతన బాలికలు వారిని పిలుచుకునే పేర్లు. మాబాబుగారిది గంభీరమైన విగ్రహం. స్ఫురద్రూపం. ఆకర్షకమైన ముఖవర్చస్సు. ప్రథమ దర్శనంలోనే క్రాంత దర్శియైన ఋషి పుంగవుని హృదయపులోతుల్ని చవిచూపించేది ఆ ఆలోచనా తీక్షత. దీర్ఘాలోచన పథవశత్వంలో (తెల్లని ఖద్దరు ధోవతీ- లాల్చీవేసుకొని) యేచెట్టు మొదట్లోనో కూర్చొని అహింసామూర్తి బుద్ధుని తలపిస్తూ వారు ఒక్కొక్కసారి మాపిలుపునుగూడా గమనించే వారుగాదు. ఆ సమయంలో మేము వారికి మౌనభంగ మౌతుందేమోఅని వెరచి దరికి వెళ్ళేవాళ్ళంగాదు. ఆవిధంగా ఆధ్యాత్మిక చింతనలో ఉండిగూడా వారు సాంస్వత పారావారాన్ని కుణంగామథనం చేశారు. ఆ సాగరగర్భంలోనుంచి దివ్యదీపులతో ఆ మూల్యములైన ఉద్గ్రంథరత్నాలు వెలువడ్డాయి అవే మాలపల్లి, నాయకురాలు, రాట్నమూ- మగ్గమూ, భావతరంగాలు, సోది, తిక్కన మొదలైనవి.

ఆరోజుల్లో జాతీయతా చిహ్నంగా వెలసినందువల్ల మా నికేతనంలో యింగ్లీషు నేర్పేవారుకారు. ప్రతిభతోను, మాతృదేశ చింతనతోను స్వావలంబన జీవనం గడుపగలిగి ఉండాలనేది ఆ దంపతుల ఆదర్శం కుటీర పరిశ్రమలలో కుశలురను చేయాలని వారినంకల్పం. చిన్నచిన్న పనులకు కూడా పరులపై ఆధారపడి ప్రస్తుత కార్యక్రమాలను నిలుపుకునేవారుంటారు. మా బాబుగారికి అలాంటి మనస్తత్వం యేమాత్రం రుచించేదే గాదు. సేవాగాంలోలాగా అన్నిపనులూ బాలికలే స్వయంగా చేసుకోవాలని వారిపట్టుదల. పలుగూ - పారా మొదలుకొని' భారత భాగవతాలను సునాయాసంగా అర్థంచేసుకునేవరకూ బాలికలను తయారు చేయాలనేది వారి తీవ్రవాంఛ. ఉదయం లేచింది మొదలు దరిద్రనారాయణుని ఆరాధనలోనే వారి పవిత్రసేవ పథవళ్ళు తొక్కేది. ఆహార విహారాలలో బాలికలతో సన్నిహిత సంబంధం కలిగి ప్రతిచిన్న పనినీ పరికించి వారితో చేయించటం బాబుగారి కెక్కువ యిష్టం. ఎందుకో చెప్పలేనుగాని ఆరోజుల్లో నైజాం రాష్ట్రంనుండియేబాలిక వచ్చినా సరే అతి సన్నిహితంగాఅప్యాయతతో దగ్గరికి దీసుకొని ఆదరించటం అదంపతులకు మామూలు. అవిధంగా వారి అనుగ్రహానికి పాత్రురాలై అగ్రతాంబూలం అందుకున్నారు శ్రీమతి సంఘం లక్ష్మీబాయమ్మగారు. ఆమె ఆరోజుల్లో అవృద్ధ దంపతుల సేవే పథమార్థంగా భావించి, మాబాలికలందరిపైనా యాబహుమాన్యంవహించి వారి అడుగుజాడల్లో నడిచి వారిఅనుగ్రహాన్నిపొందిన అదృష్టవంతురాలు. పైవిధంగా ఎక్కడెక్కడినుంచో బాలికలు నికేతనంలో విద్యాభ్యాసంకోసం వచ్చేవారు. తత్ఫలితంగా ఉన్నవ దంపతులప్రేమను తనివిదీరాతాగి తన్మయత్వం పొందేవాడం.

బాబుగారు పాఠాలు చెప్పటంలోను, అమ్మగారు మామంచి చెడ్డలను కనుక్కోవటంలోను ఏర్పాటుగా ఉండేవారు. సాయంత్రం వేళల్లో బాబుగారు ఆలోచనా నిమగ్నులై చెట్ల క్రింద కూర్చున్నప్పుడు మాకు తెలియని పాఠాలు చెప్పించుకోవడానికి వెళ్ళేవాళ్ళం. తేనెసోనలు గురినినట్లు వారినోట్లోనుంచి వెలువడే ఆ భావాలరుచిని స్వానుభవంతో తెలుసుకోవలసిందేగాని వేరేమాతంలేదు. నవతసాలూ బాబుగారికి కరతలామలకాలు. భాగవతంలోని భక్తిరస ఘట్టాలైన ప్రహ్లాద చరిత్ర, గజేంద్ర మోక్షణగాథ, కృష్ణలీలలు, భారతంలోని సంజయ రాయబారము, కృష్ణ రాయబారము మొదలుకొని ప్రబంధనాయికల మనస్తత్వం వరకూ వారు చెప్పుకొని పోతూవుండే అంశాలు మనకు తెలియని యేలోకాలకో మోసుకొని పోయేవి. తెప్పరిల్లి యీలోకంలో పడే వరకూ మనమున్నది యీ ప్రపంచమేనా అనిపించేది. బాబుగారు చక్కని వక్త. మితభాషికూడాను మాటలనుతూచి తూచి ఉపయోగించేవారు. అయినా వారెంత మితభాషో, అంతటి వ్యాఖ్యాతకూడా. ఒక్కొక్క విషయాన్ని విపులీకరించి చెప్పే సందర్భంలో మల్లినాథుని మరపించేవారు. ముఖ్యంగా భాగవతంలో వారికి నచ్చింది ప్రహ్లాదపాత్ర, భక్తితోపాటు వారి నాకర్షించింది ప్రహ్లాదుని శీలం. అందుకే తరచుగా "కన్నుదోయికి నన్యకాంతలడ్డంబైన, మాతృభావముం జేసిమరలువాడు" అనే పద్యాన్ని ఆధారంగా తీసుకొని వర్ణించే సమయంలో రెండవ ప్రహ్లాదుని తలపించేవారు. రేపల్లెలో గోపాలకులను వెంట వేసుకొని, చేతిలో వేణువును దీసుకొని ఆవులవెంబడి అల్లరిగానడిచి, కాళింది పులినతలాల్లో మోదులు చిగిరించేలాగా, ప్రకృతి పులకించేలాగా వేణువు నూదుతూవుండే గోపాలుని కమనీయ విగ్రహాన్ని వర్ణిస్తూ తానుగూడా గోపాలుడైపోయేవారు. రకరకాలైన వారి భావతరంగ డోలికల్లో ఊగి ఊగి మైమరచి తెప్పరిల్లడం అసాధ్యంగా ఉండేదిమాకు. బాబుగారు నవ్వుతూ మాట్లాడుతూవుంటే చూచేటప్పుడూ- వినేటప్పుడూ చంద్రుని చూచిన సముద్ర కెరటాల్లాగా మా హృదయాలుప్పొంగేవి. సారస్వత జీవనంలోనేగాక బాబుగారి పవిత్రజీవితం రాజకీయరంగంలో ఉమ్మడిగా రాణించింది. వారి అనుభవాలన్నీ కథలసంపుటిఅనవచ్చును. సహాయ నిరాకరణోద్యమంలో వారు చూపిన మహత్తరత్యాగము, అచంచలదీక్ష అసమానములైనవి. పల్నాటి సీమలో పుళ్ళరివి గురించి వారు లేపదీసిన మహాస్థవం- నడిపిన ఉద్యమం యిప్పటికీ పల్నాటి ప్రజలు కథలు - గాథలుగా చెప్పుకుంటూ వుంటారు. అచిహ్నాల నన్నిటినీ బాబుగారు మమ్ములను స్వయంగా వెంట దీసుకొని వెళ్ళిచూపించారు. కట్టలు తెంచుకున్నట్లుగా అఘటనలన్నీ వారి దృగ్విధిలో మెరుస్తూవుంటే చెప్పుకొనిపోతూనే ఉండేవారు. కథలుగా చెప్పారు. కావ్యాలల్లినారు. కలకాలం మామనస్సులల్లో కాపురం చేసేటట్లు బ్రహ్మనాయని దీక్షాపాలన, బాలచంద్రుని శౌర్యము, నాయకురాలి తంత్రము నవిమర్శగా - కర్ణపేయంగా వినిపించారు. కురుక్షేత్రసంగ్రామాన్ని మరపించే పల్నాటిగాథలను మా వార్షికోత్సవ సందర్భంలో బాలికలతో ప్రదర్శింప జేసి ప్రేక్షకులను మురిపించి ఉప్పొంగి పోయేవారు వారు. ఇక మాలపల్లిలో జ్యోతి అప్పాదానుల ప్రేమ వారి విశ్వప్రేమకు హద్దతిని చ్చింది. సుఖదుఃఖ నిలయమైన యీ ప్రాపంచిక బంధనాలకు లొంగిపోయే మానవుని వివిధ దశలను ఒక్కొక్క పాత్రద్వారా బాబుగారు రసవత్తరంగా వర్ణించి చెప్పేవారు. ఇలాంటివెన్నో? చెప్పితే చాలదు.

అప్పుడు మానికేతనంఅన్నికులాల వాళ్ళకూ, మతాల వాళ్ళకు స్వాగతమిస్తుండేది. ఎవరైనా సరే కులమత విచక్షణలేకుండాహాయిగా ఉండేవారు.

ఇకవారి కార్యక్రమాలలో చెట్లను పెంచటం, పెద్దచేయటం ముఖ్యమైంది. రోజూ మేము మాకిచ్చిన భాగాలకు చెట్లకు నీళ్ళు పోసేవాడం సాయంత్రం వేళల్లో. ఆరోజు నీళ్లు పోయటం మానితిమా తిండి సున్న అన్నమాటే. చెట్లు చిగిరిస్తున్నా, మొగ్గలు తొడుగుతున్నా బాబుగారికి అమితమైన ఆనందం. ఉదయాన లేవటమే వారు చెట్లలో కనిపిస్తుండేవారు. వాటి ఎదుగు బొదుగులను బహుజాగరూకతతో పరిశీలించేవారు. ఒక్కొక్కసారి అక్కడే నిలువబడి దీర్ఘాలోచనలో పడిపోయేవారు. చిన్నతనంవల్ల మాకు తెలియక బాబుగారికి చీమలభాషా- చిలుకల భాషా వచ్చునని మాలోమేము తర్కించుకుంటుండేవాళ్ళం. వారికి కోపం రావటం అరుదు. రెండు సందర్భాలలో మాత్రం వారి దృష్టి నుండి తప్పించుకోవటం, కోపానికిగురికాకపోవటం మాకు చేతనయ్యేది గాదు. ఒకటి చెట్ల అరుపులుగాని, కాయలుగాని కోయటం. రెండోది ప్రార్థన గంటకు ఆలస్యంగా రావటం. ఎంతవిధిలేని పరిస్థితుల్లోనైనా సరే యీరెండు నియమాలకు మేము బద్ధులమై ఉండవలసిందే. తప్పితిమా గుంజీళ్లు తప్పవుగావు.

ఇకపోయేదుపునుగూర్చివారి దగ్గర నేర్చుకోవలసిందే. ఏవస్తువైనాసరేఅతి చౌకగా - పిరివిగా దొరుకుతున్నప్పటికీ వ్యర్థంచేయగూడదనేది బాబుగారి పట్టింపు ముఖ్యంగా బాలికల భోజన విషయంలో వారు చూపేశ్రద్ధ మాకిప్పటికీ కొత్తగానే ఉంటుంది. ఒక బాలిక భోజనసమయంలో పనికి రానిదానిగాని, యిష్టంలేదనిగాని పారవేయ దలచుకుంటే అక్కడ బాబుగారు హాజరు. ఎదుట నిలువబడి తెనిపించిగాని వదిలేవారుగారు. ఆ అలవాటు యిప్పటికీ మాలో చాలా మందికి ఉండిఉంటుంది. నికేతనపు అలవాటని నగర్వంగా చెప్పుకుంటాం గూడా. అనాథబాలికలను ఆ దంపతులు దరికిదీసి తలిదండ్రులైనారు. వారికి వివాహం చేయటం - అత్తవారిళ్ళకు పంపటం అనేవి కణ్వాశ్రమాన్ని తలపిస్తుండేవి. అప్పుడు మా హాస్టలు పెండ్లి పందిరిగా కళకళ్ళాడుతూవుండేది. పిల్లలు కొందరు వివాహాలై అత్తవారింటికి వెళ్ళుతూ బాబుగారి దగ్గరికి ఆశీర్వాదంకోసం వచ్చినపుడు పెంచిన ప్రేమ కుచిహ్నంగా ముత్యాల్లాంటి రెండు కన్నీటిచుక్కలు బాలికల శిశస్సులపైన రాలేవి. ఆ సమయంలో "యాస్యత్యద్య శకుంతలేతి హృదయం" అని అన్న ఆనాటి కణ్వుని వాణి ఆ ఉద్విగ్నదయంలో ప్రతిధ్వనించేది. ఆహృదయం నిండుకుండ సహనమూర్తి. రాజకీయోద్యమంలో వారు తమ సంపత్తిని- పదవిని త్యాగంచేశారు. వారి చేతికింద శిక్షణ పొందిన విద్యార్థినులు చాలామంది యీరోజున వివిధరంగాలలో పేరు ప్రతిష్ఠలు సంపాదించుకుంటున్నారు. ఇప్పటికీ లక్ష్మీబాయమ్మగారు మా అమ్మగారనీ, లక్ష్మీనారాయణగారు మా బాబుగారనీ నిండు మనస్సుతో చెప్పుకుంటూ ఉన్నారు. శారదానికేతనం ముమ్మూర్తులా శాంతి నిలయమే. ముప్పై వసంతాలకుపైగా తన కళలన్నిటిని తీరుతీరులా దిద్దుకొని ఉన్నవదంపతుల సేవాఫలితంగా, శాశ్వత చిహ్నమై నిలిచిన శారదా నికేతనం వారి అనంతరం గూడా తన కీర్తి చంద్రికలను దశదిశలవ్యాప్తం చేసినరోజు పరలోకంలో ఉన్నవారి ఆత్మలకు హాయిగలుగుతుంది. దీనికి మన ప్రభుత్వమూ- ముఖ్యంగా వారి అనుయాయులు పూనుకొన్నరోజు వారులేని లోటు లోటుగా కనిపించదేమో?

నాడు - కమ్యూనిస్టులు - నేడు

శ్రీ రావిపాటి ఆంజనేయులు

"1948 లో జరిగిన కమ్యూనిస్టు పార్టీ కలకత్తా సమావేశములో యావద్భారతదేశమందంతటా హత్యలు, లూటీలు, గృహదహనాలు, దోపిడీలు వగైరా విధ్వంసక చర్యలద్వారా ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకొని, రష్యాకనుబంధ రాజ్యంగా చేయాలనే నిర్ణయానుసారంగా కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్ర, హైదరాబాద్, మలబార్ మున్నగు దక్షిణ భారతదేశ ప్రాంతమందు అంతటా నమ్మెలు లేవదీయటం, పశులను బెదిరించటం, గ్రామాలపై మూకుమ్మడిగా దాడి చేసి అమాయక ప్రజలను హతమార్చడం, అన్యాయాలకు, అక్రమాలకు ఒడిగట్టడం, గృహాలను, పశుగాసాన్ని తగులబెట్టడంలాంటి దుశ్చర్యల ద్వారా ప్రజలను భీభత్సాలను చేసి ప్రభుత్వ యంత్రాంగాన్ని కూలద్రోసి, దౌర్జన్య పద్ధతుల ద్వారా ప్రభుత్వాన్ని చేపట్టాలని కమ్యూనిస్టులు చేసిన దుస్సంకల్పం, ప్రయత్నాలు విఫలమయ్యాయి. అమాయకులెందరో హతమయ్యారు. కమ్యూనిస్టుపార్టీ అధినేతలు మాత్రం అంతులేకుండా మాయమయ్యారు. క్షమాపణ వేడుకొని అపాలజీలు వ్రాసి లొంగిపోయారు చాలామంది. మనఃపరివర్తన కలిగిందన్నారు. రణదివెగారి రణధీరత మూడు మాసాలలో మాయమైంది. అనంతరము 1950 లో జరిగిన కమ్యూనిస్టుపార్టీ సమావేశములో రక్తపు మరిన హస్తాలను కడుగుకున్నామని పెద్ద పెద్ద ప్రకటనలు చేశారు. ఆంధ్రలో, కడితర ప్రాంతాలలో వారు గావించిన హత్యాకాండ, తడితర విధ్వంసక చర్యలను కప్పిపుచ్చుకోవడానికి అనేక కుటిలయత్నాలు చేశారు. 1952 ఎన్నికలలో కాంగ్రెసుపై లేనిపోని అభాండాలు వేశారు. కట్టుకథలల్లి శాకమ్ములలో లెవాడవాడలా కూశారు. ప్రజలను అదిరించి, బెదిరించి ఓట్లు సంపాదించి గద్దెనెక్కాలని వివిధ విధాలుగా ప్రయత్నాలు చేశారు. అనిశ్చిత రాజకీయ వాతావరణానికి లోనైన నాటి ప్రజలను మభ్యపెట్టి, నీతినియమాలను వదలి, అన్యాయాలకు అక్రమాలకు దిగి ఆంధ్రలో కొన్ని సీట్లు సంపాదించగలిగారు. కొన్ని కొన్ని ప్రదేశాలలో విజయాలు సంభవించేసరికి విజయగర్వంతో ముద్రాసు ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకోవాలనేకుతూహలంతో ప్రజాస్వామ్యవాదులను మభ్యపెట్టటానికి కుంటెత్తులెత్తేశారు. కాని వారి కుటిలయత్నాలన్నీ రాజాజీ గొడ్డలి పేటుతో పటాపంచలై మటుమాయమయ్యాయి. పార్టీలో కలవరం బయలుదేరింది. ఆరిండియా కమ్యూనిస్టుపార్టీ రాజాజీ విసిరిన ఆంబాంబును చూచి అదరిపోయింది. వారాశించినదంతా వమ్మయింది. దారితెన్నూగానక తల్లిదండ్రులు లేని పిల్లలవోలె విలపించారు. రాజాజీని ఎన్నో తిట్టారు. యింతలో గతంలో పార్టీ అగ్రస్థానంనుండి నెట్టి యబడిన పి. సి. జోషీ విధానమే సన్మార్గమైనదని బుద్ధి కలిగిన కొందరు కమ్యూనిస్టులలో కలవరం బయలుదేరింది. రణదివే పార్టీకార్యదర్శి పదవికి నీర్యువదలవలసివచ్చింది ప్రముఖ భూస్వామి చండవారు కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. తెలంగాణా ప్రాంతములోనున్న కమ్యూనిస్టులు తమవద్దనున్న ఆయుధాలను ప్రభుత్వానికి యిచ్చివేయటానికి సిద్ధముగావున్నామని, కాని ప్రభుత్వము మమ్ములను క్షమించివదలి వేయాలని రాయబారాలు సాగించారు. ప్రభుత్వముచే అరాచక చర్యలన్నీ అరికట్టబడేసరికి లొంగిపోక తప్పలేదు. నిశ్చిత రాజకీయాపంథా ననుసరించి పార్టీ అభివృద్ధివరచే నిమిత్తము అజయఘోష్ మరో ఆరు మాసాలకల్లా కార్యదర్శిగా ఎన్నుకోబడి చండి వారికి సెండాఫ్ చెప్పారు. అంతటితో అధికార పదవుల సంరంభం ముగిసింది. కాని పార్టీ పాలసీలో మార్పు సంభవించలేదు. 1948నుండి 1950 వరకు తాము చేపట్టిన కార్యక్రమమంతా తప్పంటూ లెంపలువేసుకున్నారు. క్షమాభిక్ష వేడుకున్నారు. పాపభీతి గలిగిన గ్రామాలలోని ప్రజలు వారలనుక్షమించారు. మేమూ దేశంకోసమే పుట్టాం. దేశంకొరకే పెరుగుతున్నాం. మాదీ దేశంఅంటూ వెర్రికేకలువేశారు. గ్రామగ్రామాన యింటింటా తమ పూర్వవిధానాన్ని మార్చుకున్నామని, పార్టీనిఆదరించమని ప్రజలకు ఆపదమొక్కులు మొక్కారు. ఎన్నాళ్ళో మౌనవ్రతకటనలు గావించారు. అంతలో 1952 ఎన్నికలు రావటం, కొన్నివిజయావకాశాలు కలగటం, దాంతో మత్తెక్కిన మత్తేభములా విజృంభించి వెలికిలపడ్డారు. డెమాక్రటిక్ ఫ్రంటంటూ ప్రజాస్వామ్యవాదులను కొన్ని కొన్ని ప్రాంతాలలో మోసంచేశారు. యింతలో 1955 ఎన్నికలొచ్చాయి. గతాన్ని మరువండి బుద్ధి కలిగి మసలుకుంటాం. ప్రజాస్వామ్యమును పరిస్తున్నాం. అదే పద్ధతిలోనే మేము నడువడలచాం మమ్ములనుకూడా ఒక కంట చూడండంటూ వాడవాడలా బాకాలూదారు. నినాదాలను తెరకెక్కించారు. లాటీలు పట్టారు. దౌర్జన్యాలు చేయాలని సంకల్పించారు కాంగ్రెసులు సాగలేదు. ఆంధ్రులు ప్రజాస్వామ్యవాదులని అజేయులని, జాతీయాభిమానులని కమ్యూనిస్టుపార్టికి దాని విధానాలకు బద్ధవ్యతిరేకులని కమ్యూనిస్టులు గుర్తించక, ఓటమినను భవించక తప్పలేదు. కొమ్ములు తిరిగిన ప్రముఖ నాయకులు సైతం ఎక్కడి వారక్కడ కీడిపోయారు. అమృతసర్ సమావేశము చరిత్రాత్మకమైనదంటూ, అందు జరిగిన నిర్ణయాలే మాపార్టి విధానాలని, శాంతియుత ప్రజాస్వామ్య పద్ధతి ద్వారానే మేమికనడువ నిశ్చయించుకున్నామనియు, విప్లవం ద్వారానే సామ్యవాద సమాజ స్థాపన తథ్యమనియు తీర్మానాలు గావించినట్లు, వాటిని అమలుపరచునట్లును ప్రకటనలు గావించారు. వాడవాడలా చాటారు. వారి హింసాకాండను దవించాడిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు వారి మాటలకు మోసపోలేదు. పార్టీ విధానమంతా మారినదంటూ మార్పు అనివార్యమని. యిది ప్రగతిలోనే సహజమని, యిదే మార్క్సిజంలోని పరమ రహస్యమని డంబార ప్రకటనలు చేశారు. తప్పులుంటే క్షమించుమని, తమనుకూడా మానవులుగా పరిగణించుమని ప్రజాసీకాన్ని వేడుకున్నారు. నీతిమంతుగా మసలుకుంటామన్నారు. ఆత్మవిమర్శన చేసుకున్నామన్నారు. ఇదే మా పార్టీలోమాలోగల గొప్పతనమని అన్నారు. నీతిశాస్త్రమైనవిధానాలను ఒక ప్రక్క అవలంబిస్తూ, మరో ప్రక్క యీ ప్రచారం చేయటం ప్రారంభించారు. వీరి చర్యలను ప్రజలు ఒక కంట కనిపెడుతూనేవున్నారు. ఆంధ్రలో చిత్తయిన కమ్యూనిస్టు పార్టీని గాంచి ఆలిండియా కమ్యూనిస్టు నాయకులు విలపించారు. కారణాలను పెదక ప్రయత్నించి, ఆత్మసంతృప్తి కొరకు అంచనాలు తప్పలని తమలో తామే సంతృప్తి చెందారు. కమ్యూనిస్టు పార్టిని అభిమానించి ఆదరించిన ఓటర్లను అభినందించుచూ ప్రకటనలు గావించారు. కాంగ్రెసుపై లేక్కకుమించి అపనిందలు వేశారు. అబద్ధాల వర్షం కురిపించారు. ఇంతలో వారిలో వారికి పదవుల వద్ద గ్రద్దులాట ఆరంభమైంది. అగ్నిపర్వతంలాగల్లోకొచ్చింది. వారభిమానించి, ఆదరించి, ప్రేమించి, ఆదరించి, అనుసరించే రష్యా అధినేతలు కృశ్చేవ్, బుల్గానిన్‌లు మన దేశం రావడం, మన దేశములో జరిగిన, జరుగుచున్న మార్పులను చూచి, వారు దిగ్భ్రాంతులుగావటం ప్రకటనలను చేయటం మన్నన నవి వారికి పట్టి పెలక్కాయ గొంతున పడినట్టయింది. దేశంలో అభ్యుదయమంటూ ఏమీ జరుగలేదని ప్రచారం గావించుచున్న కమ్యూనిస్టులకు రష్యా అధినేతల ప్రకటనలు నిప్పుల కుంపట్లలోలె కనిపించాయి. దానికోసంకంటి యెత్తు వేశారు. అతిథులుగా వచ్చిన పెద్దలు అలా చెప్పక మరేం చెప్పుతారు? రష్యా అధినేతలు మర్యాద కొరకే అలా మాట్లాడారన్నారు. యథార్థాన్ని ఒప్పుకోక, వారికున్న సహజ నైజగుణాన్ని ప్రదర్శించారు. కాని, యథార్థాలను పరిశీలించున్న ప్రజలు కమ్యూనిస్టుల మోసప్రచారానికి లొంగలేదు. గత నాలుగు మాసాలనుండి వారిలో వారికి పదవులవద్ద క్రుమ్ములాట ఆరంభమైంది. ఒక్కప్రక్క డాంగే, మరోప్రక్క అజయఘోష్, యిరువర్గాలమధ్య సంఘర్షణఆరంభమైంది. వారు కోరి వలచే వర్గ సంఘర్షణ వారిమధ్యనే ఆరంభమైంది. ఈసంఘర్షణలో ఎవరు నెగ్గుతారో తెలియకుండ. కేరళ ప్రభుత్వ దమనవిధానం ఒకప్రక్క విశృంఖలంగా సాగిపోతూఉంది. ప్రతిపక్షాలను నుట్టుబెట్టి ప్రజలను భయభ్రాంతులను గావించి, తద్వారా కేరళ నుండి అంతర్యుద్ధాన్నారంభించి, దేశాన్ని హస్తగతం చేసుకోవాలని ఎన్నో ఎత్తులు వేశారు. కాని యావద్భారత ప్రజలు ఒక్కసారిగా కమ్యూనిస్టుల నవాలు నెదుర్కొంటూ, కవడ్డారంటూ హెచ్చరికలు చేశారు. అంతటితో అంతర్యుద్ధనినాదంమాయమైంది. ప్రకృతి మాత చల్లని చూపులు ప్రసరింప నారంభించాయి. కేరళ ప్రభుత్వపు గుట్టు బట్టబయలైంది. దంభాచార ప్రకటనలలోని యథార్థం బట్టబయలైంది. కార్మికులతో, విద్యార్థి విద్యార్థినులతో లైతులతో విప్లవం ఆరంభమైంది అన్ని వర్గాల ప్రజలతో ఆ పార్టీ పట్ల ద్వేషం మరింతగా పెచ్చుపెరిగింది. ప్రజలను బెదిరించి, అదరింది భయభ్రాంతులు గావించాలని సంకల్పముతో ప్రభుత్వ యంత్రాంగాన్ని కమ్యూనిస్టు పార్టీ సభ్యులకే దఖలుపరచింది ప్రభుత్వంతత్ఫలితంగా రాజకీయ హత్యలు ప్రారంభమయ్యాయి. విప్లవ భావాలుగల యువకులు, కార్మికులు, రైతులు, తదితర శ్రామిక వర్గ ప్రజలు తమ తమ హక్కుల రక్షణకావాలంటూ ఆందోళన ప్రారంభించారు. నోరైన ప్రతి ఒక్కరినీ కొట్టింది ప్రభుత్వం. శాంతియుత పద్ధతులతో సత్యాగ్రహానికి పూనుకున్న విద్యార్థి విద్యార్థినులను, కార్మికులను కాల్చారు. కాంగ్రెసు వాదులను హత్య గావించారు. కాంగ్రెసు కార్యాలయాలపై దాడులు జరిపారు యింకెందరెందరో ఎర్రకోటకు భారతికి ఆహుతయ్యారు. దేశమంతా ఒక్కసారిగా గగ్గోలు పుట్టింది. మంత్రిగారి సభలో హత్యలు-మంత్రిగారి గ్రామంలో హత్యలు-మంత్రిగారి అబద్ధ ప్రకటనలు యివి నిత్యకృత్యములైనవి. హంతకులకు రక్షణ కల్పింపబడింది. యావద్భారత ప్రజలు జరుగుచున్న దమన విధానాన్ని నిరసించారు. యింతలో పార్టీలో లోగడనుండి రగుల్కొనుచున్న వర్గసంఘర్షణ మరింత విస్తృతమైంది. డాంగేను పార్టీనుండి బయటకు నెట్టాలని ప్రయత్నాలు జరుగుచున్నట్టు తెలియుచున్నది. యింతవరకు చాలా మంది పార్టీనుండి బయటకు నెట్టబడ్డారు. కుట్రానులో అఖిలభారత కమ్యూనిస్టు సమావేశాలు జరిగినవి అందు అమృతసర్ సమావేశ నిర్ణయాలను మార్చుచేయ బూనుచూ కొన్ని సవరణలు ప్రతిపాదింపబడినవి. అంతేకాదు అప్పట్లో కేంద్ర కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గము ఒక తీర్మానము గావించుచూ కాంగ్రెసు పాలిత రాష్ట్రాలలో జరుగుచున్న హత్యలను రాజకీయ హత్యలుగా ప్రచారము చేయాలంటూ ప్రకటనలు చేశారు. కేరళలో తమ పార్టీ సాగిస్తున్న హింసాకాండ బట్టబయలు కాకుండునట్లు దానికి ప్రత్యామ్నాయంగా ఈ ఎత్తుగడ వేశారు. ఈ ఎత్తుగడకు సమాధానము ఒక్కటే ఒక్కటి "కాంగ్రెసు యీనాటిది కాదు. ఎనుబదివత్సరాల చరిత్రను కలిగి, ఈనాడు పవుపవుమనుదంతటాగల సభ్య దేశాలలో గౌరవ స్థానాన్నంది, శాంతియుత రాజ్యంగా, శాంతి దూతల స్థావరంగా పరిణతిచెంది కీర్తి నార్జించిన భారతదేశాన్ని తాలిస్తున్నదనుటలింపలేదు కాంగ్రెసేనని ప్రతిఒక్కరు గుర్తించాలి. కాంగ్రెసు ఏనాడూ హత్యలు చేయమనిపోత్సహించలేదు.

చెప్పలేదు. అహింసాయుతంగా, శాంతియుతంగా మహోన్నత్యమాలను నడిపిస్వరాజ్యాన్ని సాధించి అభ్యుదయాన్ని సాధించింది కాంగ్రెసు- సాధించుతూ ఉంది. సాధిస్తుంది. యావద్భారత జాతికి ఏకైక సంస్థ కాంగ్రెసేనదేది యథార్థం. ఈ మాటను ఎవ్వరూ కాదనలేరు. యిందులకు ప్రజల సాక్ష్యం కమ్యూనిస్టుల్లో అభిమానించే రష్యా చైనా అధినేతలే. ఎన్ని తప్పులు పేర్కొలు తొక్కినా, ఎన్ని కుయుక్తులు పన్నినా, కాంగ్రెసును ఎవ్వరూ ఏమీ చేయలేరు. కాంగ్రెసు ఒక అజేయమైన ప్రజాశక్తి ప్రవాహం. దానిని ఆపగల ధీశక్తి ఎవ్వరికీలేదు. ఆపవలయునని ఆతురతపడి అడ్డుపడే అమాయకులు అంతం కాగలరని హెచ్చరిస్తున్నాను. కమ్యూనిస్టు పార్టీ తీసుకొన్న యీనిర్ణయంనీతి బాహ్యకర విధానావలంబనకొక నిదర్శనమాత్రమని నేనునొక్కి చెప్పగలను. దేశంలో హింసా విధానాన్ని తిరిగి అవలంబించాలని మద్రాసు సమావేశములో నిర్ణయం జరుగనున్నట్టు తెలియుచున్నది. భారతదేశ ప్రశాంత వాతావరణాన్ని కలుషితం చేయ బూనినవారెవ్వరూ యింతవరకూ ఎవ్వరూ కృత కృత్యులు కాకపోగా తామే తీసుకొన్న గోతులలో పడ్డట్టు ఋజువవుతూఉంది. కమ్యూనిస్టులు ఈ సత్యాన్ని గుర్తించి పునర్విమర్శ చేసుకోవలసి ఉంది. హంగేరిలో, స్టాలిన్ అనంతరం రష్యాలో జరిగిన రాజకీయ హింసాకాండలే కమ్యూనిస్టు లోగుట్టును బట్టబయలు చేయుచున్నవని గుర్తించిన ప్రతి కామ్రేడ్ పార్టీకి తిలోదకారీయక తప్పదు. యిప్పటికైనా మించిపోయిందిలేదు. మీ మీ నిర్ణయాలను మానుకొని స్వజాతిపట్ల, స్వదేశంపట్ల ఆదరాభిమానాలు గలవారై పూజ్య బాపూ ప్రవచించిన శాంతి పథంలో వయసించవలసినదిగా నా సోదరులైన కామ్రేడ్స్‌ను నేను కోరుతున్నా. వారు భారతీయులే- మనమూ భారతీయులమే. అనే భావంతో నేని ప్రకటన గావించుచున్నాను. యిందలి యథార్థసత్యాన్ని గుర్తించి, ఆత్మ విమర్శ చేసుకొని తమ తమ భావాలను మార్చుకోగలిగిన కామ్రేడ్‌లు ఎవరైనావుంటే నంతోషిస్తా, ఏ కామ్రేడ్ అయినా యింతవరకూ యీ పదివత్సరాలలో భారతావనియందు జరిగిన ఏ ఒక్క అభ్యుదయ సాధనకైనా ప్రయత్నించాడేమో గుండెమీద చెయ్యిజేసుకొని చెప్పగల వారెవరైనాయున్నారాయని నేను పల్కిస్తున్నా గ్రామప్రశాంత జీవితాలను కలుషితంచేయటం మినహా కమ్యూనిస్టులు చేయగలిగినదేమీ లేదనేది తెలిసికొనగల ప్రతి కామ్రేడుకు తెలుసు. పట్టుదలనేని భీష్మించుకొని కూర్చొనక యథా

[మూడవపేజి చూడుడు

విద్యా లక్ష్యాలలో మార్పులు

క్రమశిక్షణను హెచ్చించడానికి అవసరమని కేంద్ర విద్యామంత్రి డాక్టర్

" కె. యి. డబ్ల్యు "

డాడ్జ్ ట్రక్కులు

డీసెల్ లేక పెట్రోల్ ఇంజనులతో అమర్చబడినవి

165" వీల్ బేస్, 18,500 పౌన్లు: గ్రాస్ వెహికల్ బరువు పెలోడ్ : 5 టన్నులు.



* సెమి ఫార్వర్డ్ కంట్రోల్.
* ప్రథమములో తక్కువ ధర.
* నడుపుటలో పొదుపు.
* నిర్వహించుట, సర్వీసు సులభము.
* అమ్మకము చేసిన తరువాత కూడా స్వీసు చేయును.
* మార్కెట్‌లో చాలా తక్కువ డీసెల్ పవర్ ట్రక్కు.
* వాయిదాల అమ్మకపు పద్ధతి ఏర్పాటు చేయబడును.

సంప్రదించండి:

బాంబే సైకిల్ & మోటార్ ఏజన్సీ లిమిటెడ్.

గిన్‌వాల బిల్డింగ్స్,

మహాత్మాగాంధి రోడ్, సికింద్రాబాద్.

ఫోన్ నెం: 6891.

(Saba)

వివాహితులకు మాత్రమే

84 చిత్రములతో గల కాశ్మీరి శాస్త్రము

ప్రకటన ద్వారా తెలియ జేయుటకు వీలుకానట్టి విషయములు ఎన్నోకలవు. మాకాశ్మీరి శాస్త్రమువల్ల పాఠకులు విపరముగా పూర్తి విషయములు తెలుసుకొనుటకు మంచి అవకాశము లభించును. ప్రస్తుతము మార్కెట్‌లో ధర రు. 4/-

పడక యింటి పటములు

అనేక రకముల పడక యింటి చిత్రములు, ఇతర రహస్యముల తెలుసుకొన దలచే యెడల నేడే ఆర్డరు పంపండి.

25 గల సెట్టుకు రు. 6/-
శాంపిల్ సెట్టు 12 కు రు. 3/50.

PARIS ART HOUSE (Sec. 105)
Durgiana AMRITSAR.

రేడియో

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

మంగళవారం, అక్టోబర్ 28

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ). 6-35 కార్యక్రమవివరణ 6-40 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 7-00 హైదరాబాద్ బి వలె, 7-45 కర్ణాటకసంగీత పాఠము (సి ని యర్ల కు) 8-00 హైద్రాబాదు బి వలె 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైద్రాబాద్ బి వలె, 1-00 శ్యామలాదేవి: హిందూస్థానీ గాత్ర సంగీతము 1-30 హైద్రాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 పాఠశాలలకు (ఉర్దూ), 2-50 సుగమ్ సంగీత్ (ఎ-వా-) 3-00 హైదరాబాదు బి వలె 4-15 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥3-00 స్థానికప్రకటనలు. 6-05 హైదరాబాదు బి వలె, 6-15 కన్నడమున కార్యక్రమము 7-00 హైదరాబాద్ బి వలె, 7-15 మరాఠీలో కార్యక్రమము 7-30 హోలీ- ఇ-హబెరా వార్తాసమీక్ష (ఉర్దూ) అఖ్తర్ హుసేన్ 7-40 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (హిందీ).7-45 హైదరాబాద్ బి వలె 9-00 హైదరాబాదు బి వలె 9-15 ఉ-వా, 9-30 అనార్కలీ పద్యనాటిక (ఉర్దూ) 10-05 శ్యామలా దేవి: హిందూస్థానీ గాత్ర సంగీతము 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

42 02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె. 7-00 తె-వా, 7-15 శిష్టు శ్రీరామశాస్త్రి: వీణ (విజయవాడనుండి రిలే) 7-45 హైదరాబాదు ఎ వలె, 8-00 ఆం-వా, 8-15 హైదరాబాదు ఎవలె, 8-45 ప్రసారసమాప్తి.

30.66 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 వి- ఎస్. లక్ష్మీనారాయణ్ 1-00 హైదరాబాద్ ఎ వలె, 1-30 వాద్యగోష్ఠి 1-50 తె- వా, 2-00 వయోలిన్: నిలయ విద్యార్థి సుదు, 2-20 కదంబం (రి), 2-50 హైదరాబాదు ఎ వలె 3-00 మాధ్యమికపాఠశాల విద్యార్థులకు [విజయవాడనుండి రిలే] 3-30 శిష్టు శ్రీరామశాస్త్రి: వీణ (విజయవాడనుండి రిలే). 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు, 4-15 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.14 మీ (4968 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ, 7-30 మృచ్ఛకటికము [విజయవాడ నుండి రిలే]. 8- 15 శ్రోతలుకోరిన పాటలు (రి) 8- 30 విదొరైస్వామి అయ్యంగార్: వీణ [ఎ.రి-], 9-00 ఆం- వా, 9-15 సాహిత్యనందిని 9-30 హైదరాబాదు ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

957.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసారవిశేషాలు 6-40 భక్తిరంజని: 7-00 తె-వా, 7-15 శిష్టు శ్రీరామశాస్త్రి: వీణ 7-45 సంగీతశిక్షణ 8-00 ఆం- వా, 8-15 హిం- వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 లలిత్ సంగీత్ [ఎ. రి.] 1-30 బడేగులామ్ అలీఖాన్ (రి), 1-40 హిం- వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి- ప్రసారము 11(తరువాయి) 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు. 3-30 శిష్టు శ్రీరామశాస్త్రి : వీణ 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (హైదరాబాద్ నుండి రిలే). 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 మృచ్ఛకటికము 8.15 టి.ఆర్. సుబ్రహ్మణ్యం, 8-45 లలిత సంగీతం [రి], 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లము నివార్తలు, 9-15 సాహిత్య నందిని, కృత్తి వెంటి వెంకటసుబ్బారావు 9-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందము 10-00 టి.ఆర్. సుబ్రహ్మణ్యం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

గ్రామవార్తలు

ఎల్లారెడ్డి తాలూకా ఉపాధ్యాయుల సభ

నిజామాబాద్, అక్టో 24

ప్రభుత్వోపాధ్యాయ సంఘము ఆధ్వర్యమున అక్టోబర్ 19న ఎల్లారెడ్డి తాలూకా ఉపాధ్యాయుల సభ శ్రీ వి. పి. రాఘవాచారి అధ్యక్షతను జరిగెను. జూనిలిహోల్ నుండి ఉన్నత పాఠశాలవరకు స్టేటు టీచర్స్ యూనియన్ అధ్యక్షులు ఊరేగింపుతో తీసికొని పోబడిరి. ఇందు 150 మంది ఉపాధ్యాయులు పాల్గొనిరి. తరువాత జరిగిన సభయందు తాలూకా శాఖ అధ్యక్షులు శ్రీ యాఖూబ్ షెరిఫ్, శ్రీ కోటిరెడ్డి స్వాగతము తెలిపిరి. ఆర్గనైజింగు సెక్రెటరి శ్రీ సుదర్శన్ రెడ్డి తాలూకాశాఖ కార్యకలాపములను వివరించిరి. పిమ్మట స్థానిక అడ్వొకేటు శ్రీ మహమ్మద్ మొహిసిన్ ఉపాధ్యాయుడు, దేశనిర్మాణము, అనుశీర్షికపై శ్రీ అబ్దుల్ హమీదు నవభారతంలో ఉపాధ్యాయునిపాత్ర, అను శీర్షికపై ప్రసంగించిరి. జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ రామచందర్ సింగ్, కార్యదర్శి శ్రీ వెంకటరెడ్డి, ఆర్గనైజింగు సెక్రెటరి శ్రీ దేశికాచారి ఉపాధ్యాయ వ్యవస్థ సమస్యలనుగురించిచర్చించిరి. బోధన్, కామారెడ్డి, బాన్స్‌వాడ తాలూకాల ప్రతినిధులుకూడ యిందు పాల్గొనిరి. నమూనా పాఠము 'పదముల కూర్పు' అనువిషయముపై జరిగెను. అనంతరము ఆమోదింప బడిన తీర్మానములలో ముఖ్యమైనవి (1) మిడిల్ ట్రెయిన్డు ఉపాధ్యాయులకు రు- 54-98న్నర గ్రేడులు విద్యాశాఖ మంజూరుచేయవలెను. (2) రు-81 జీతములోపల ఉపాధ్యాయులను తాలూకాదాటి తబాదిలా చేయరాదు (3) భార్యాభర్తలు ఉపాధ్యాయులుగనున్న వారి నొకఊరిలోనే ఉంచుట సమంజసము. కమ్యూనిటి విందు తరువాత కార్యదర్శి క్రముద్దీన్ వందన సమర్పణము కావించెను.

[ప్రి వి]

నందిగామ తాలూకా కాంగ్రెసు కమిటీ

నందిగామ, అక్టో 24

జగ్గయ్యపేటలో జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బండి తిరుపతయ్య యింటియందు నందిగామ తాలూకా కాంగ్రెసు కార్యవర్గ సమావేశము శ్రీ కొటారు వెంకటేశ్వర్లు అధ్యక్షతన 17వ తేదిన జరుపబడినది.

ప్రత్యేక ఆహ్వానంపై విజయవాడ పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మరుపిళ్లచిట్టి [ఎం. ఎల్-ఏ-] కూడా హాజరయ్యారు.

జగ్గయ్యపేట పట్టణ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు, దోరేపల్లి లక్ష్మీపతి మరణమునకు సంతాపమును ప్రకటించుచూ తీర్మానించ బడింది.

నందిగామ- పొక్కునూరు రోడ్డు లింగాలవద్ద మునియేటికి "కాజ్‌వే", నందిగామ తాలూకాలోని నాలుగు ఎస్. ఇ. ఎస్. బ్లాకుల రీ ఆర్గనైజేషన్, కంచికచెర్ల- చెవిటికల్లు రోడ్డు; మున్నలూరువద్ద సంగమేశ్వర శిష్టు ఇరిగేషనుస్కీమును, కంచికచర్ల- పెద్దపురములోడ్డును- వీరుళ్ళపాడు వరకు పొడిగించుట, పేరు మహమ్మదుపేట గంధ్రాయిరోడ్డు, జొన్నలగడ్డ మిడిల్ స్కూలు మొదలగు తాలూకాలోపల్లెజోవకారకములయిన, అభివృద్ధికరములయిన పనులను చేయుటనుగురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు నివేదించుటకు శ్రీ మరుపిళ్లచిట్టి నాయకత్వమున రాయబార వర్గాన్ని పంపడానికి నిర్ణయించారు.

రాబోవు ఘాసంస్కరణల బిల్లులో గరిష్టనికరాదాయ ప్రమాణమును కనీసము రు- 5400/-లు నిర్ణయించవలసినదిగాను, వాణిజ్య పంటలపై విధించిన "సర్‌చార్జీ" పన్నులు వసూళ్ళను శిస్తులతోపాటు మార్చి నెలలో వసూలు చేయవలసినదనిన్నీ ప్రభుత్వమును కోరుతూ తీర్మానించ బడింది

సమావేశానంతరము జగ్గయ్యపేట పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీసామి నేని విశ్వనాథము గౌరవార్థము నందిగామ తాలూకా కాంగ్రెసు కమిటీ తరపున అల్పాహారవిందుచేయబడినది.

తాలూకా స్కౌట్లు గైడ్ల అసోసియేషన్ ప్రదర్శనలు

సిద్దిపేట, అక్టోబరు 24

తాలూకా స్కౌట్సు డిప్యూటీ కమిషనర్, శ్రీ బి- రామచంద్రం, ప్రోత్సాహంతో స్కౌట్లు గైడ్ల అసోసియేషన్ శ్రీ మెహదీఅలీఖాన్ (తహసిల్దార్) అధ్యక్షతన యీనెల 15న స్థాపించబడినది. అందు తాలూకాలోని వివిధ పాఠశాలల స్కౌటు మాస్టర్లు దాదాపు 250 బాలభటులతో వచ్చి చేరి, ప్రభాతఫేరీ జరిపి, పతాకవందనం పిమ్మట ఊరేగింపు జరిపిరి. సాయంకాలము డిప్యూటీ కలెక్టర్ ఆధ్వర్యమున సభ జరిగెను. బాలభటులు విన్యాస ప్రదర్శనలు జరిపిరి బహుమతులుకూడా పంచబడినవి.

సహకార పద్ధతి వ్యవసాయం

అధికోత్పత్తిసాధనకూ, గ్రామాలలో ఉత్సాహాన్ని రేకెత్తించడానికీ అవసరమని నెహ్రూ

హైద్రాబాద్, అక్టో 26

భారత ప్రధాని నెహ్రూ నిన్న ఉదయం గాంధీ భవనములో జరిగిన ఎ. ఐ. సి. సి. రహస్య సమావేశంలో ప్రసంగిస్తూ అధికోత్పత్తిని సాధించి, గ్రామాలలో ఉత్సాహాన్ని రేకెత్తించడానికిగాను చిన్నచిన్న వ్యవసాయ క్షేత్రాల్ని సహకార ప్రాతిపదికపై అభివృద్ధి పరచాలని చెప్పినట్లు తెలుస్తున్నది.

ఆహారోత్పత్తిపై జరిగిన చర్చలో కూడ పాల్గొన్న శ్రీ నెహ్రూ పెద్ద వ్యవసాయ క్షేత్రాలు, పెద్ద ఎత్తున జరిగే సేద్యం ఉత్పత్తి విషయమై విజయాన్ని సాధించవచ్చునని, అయితే గ్రామాలలో నూతనవాతావరణాన్ని సృష్టించడానికి దోహదం చేయవని అన్నారు.

సాంఘిక దృక్పథంతో చూస్తే పెద్ద వ్యవసాయ క్షేత్రాలు అంత మంచివి కావని శ్రీ నెహ్రూ అన్నారు. భారత దేశంలో పెట్టుబడిదారీ పూర్వయుగాన్ని అధిగమించినా ఆ మిశ్రిత వాతావరణ చిహ్నాలు యింకా ఉన్నవని శ్రీ నెహ్రూ అన్నారు. అదే దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్య అన్నారు పెద్ద వ్యవసాయ క్షేత్రాలు సంఘవిద్రోహకరమైనవైతే భూమిపరిమితిని నిర్ణయించడం అత్యవసరము. అయితే మన దేశంలో ప్రస్తుతం అనేక వ్యవసాయ క్షేత్రాలు చిన్నవి కావడం వలన ఆదాయానికి పరిమితిని నిర్ణయించడం పొరబాటౌతుందన్నారు. ప్రజలు కలసి సహకార ప్రాతిపదికపై పనిచేస్తే చిన్న కమతాలుకూడ విజయవంతం కాగలవన్నారు. అయితే సహకార సంస్థలు అధికారిక మయినవి కారాదు పెద్ద సహకార సంఘాలు గాక చిన్న చిన్న సంఘాలు అవసరమని శ్రీ నెహ్రూ అన్నారు.

తాను స్వయంగా రైతును కానని అందువలన యీ విషయమై ఎక్కువగా చెప్పలేనని శ్రీ నెహ్రూ అన్నారు. ఈప్రశ్నను పరిశీలించడానికి 15 గురు సభ్యులుగల కమిటీని నియమించి జనవరిలో నాగపూర్ సమావేశములో నివేదికనుసమర్పించుమనాలనేమద్రాస్ ఆర్థికమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యము ప్రతిపాదనను ఆయనఅభినందించారు.

కి॥ శే॥ దోరేపల్లి లక్ష్మీపతి

జగ్గయ్యపేట, అక్టో 23

జగ్గయ్యపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, శ్రీ దోరేపల్లి లక్ష్మీపతి తన 66 వ యేట యీ నెల 11వ తేది రాత్రి అనువులు బాసిరి. మరునాడు దయము పట్టణకాంగ్రెస్ యాజమాన్యమున వారి భౌతిక దేహమునకు ఊరేగింపుతో అంత్యక్రియలు జరిగినవి.

శ్రీ లక్ష్మీపతి జిల్లాబోర్డుకాంగ్రెస్ మాజీ సభ్యుడు; చాలా కాలమునుండి జిల్లా కాంగ్రెస్ సభ్యుడు. 20సంవత్సరములు ఫారెస్టు పంచాయతీ అధ్యక్షుడుగను, 12 సంవత్సరములు జగ్గయ్యపేట పంచాయతీ కోర్టు అధ్యక్షులుగను కొంత కాలము పాలేరు యిరిగేషన్ సహకార సంఘ అధ్యక్షుడు గను పని చేసిరి.

విశాల సహకార పరపతి సంఘం

గండిమాసానిపేట, అక్టో 24

శ్రీ భద్రయ్య అధ్యక్షతన గండిమాసానిపేటలో విశాల సహకార పరపతి సంఘము స్థాపన సందర్భంగా బహిరంగసభ జరుపబడినది. ఈసభలో హాతీపూరు, మీసాన్‌పల్లి, తిమ్మాపూరు, దేవన్‌పల్లి, లక్ష్మాపూర్, గండిమాసానిపేట గ్రామముల ప్రజలు 500 వరకు పాల్గొన్నారు.

విశాల సహకార పరపతి సంఘము నియమావళి ప్రజలకు చదివి వినిపించబడింది. ఆరు గ్రామములనుంచి దాదాపు 325 మంది ఈ సంఘంలో సభ్యులుగా చేరుటకు అంగీకరించినారు- సంఘము రిజిస్టర్ చేయించుటకయి నిర్ణయించ బడింది.

ఇండియాపై పాక్ ప్రతినిధి ఆరోపణలు

భారత ప్రతినిధి ఆర్థర్ లాల్ ఖండన

న్యూయార్క్, అక్టోబరు 26

పాకిస్థాన్ ప్రతినిధి భద్రతామండలి అధ్యక్షునికి వ్రాసిన లేఖలో చేయబడిన ఆరోపణలను సమితిలోని భారత శాశ్వత ప్రతినిధి ఆర్థర్ లాల్ ఖండించారు

భారత దేశం కాశ్మీర్ తన అంతరంగిక వ్యవహారంగా చెప్పడం సరికాదని పాకిస్థాన్ డెలిగేట్ తమ లేఖలో భద్రతామండలి అధ్యక్షునికి వ్రాశారు. పాకిస్తాన్ ప్రతినిధి యొక్క ఈ వాదనను ఖండిస్తూ భారత ప్రతినిధి ఇండియాపాకిస్తాన్‌లమధ్య చాలా కాలంగా కాశ్మీర్ సమస్య నలుగుతున్నదని భారత ప్రభుత్వం మొదటి నుండీ స్పష్ట పరుస్తూనే ఉన్నదని దీనిని భద్రతామండలి కాని కాశ్మీర్ సమస్యను విచారించుటకు సమితి నియమించిన కమిషన్‌గాని ఖండించలేదని పేర్కొన్నారు. ఇండియాలో కాశ్మీర్ ప్రవేశాన్ని, జమ్మూ కాశ్మీర్‌లో భారతవైన్యాల ఉంచడాన్ని భద్రతామండలి ప్రశ్నించలేదు. ఆరాష్ట్రంలో శాంతిభద్రతల పరిపోషణకు ఈచర్య దానిచే సమర్థించబడినది గూడా. పైపెచ్చు పాకిస్థాన్‌కు కాశ్మీర్ విషయమై ఎట్టి హక్కు గలదని సమితి గుర్తింపలేదు.

ఇంకా ఆర్థర్‌లాల్ పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలోదుర్భర పరిస్థితులు నెలకొని ఉన్నవని వివరించారు. ఆ ప్రాంతంలో ప్రజాసామ్యం అణచబడినది. అక్కడిప్రజలకు ప్రాథమిక స్వత్వాలు లేవు.

భారత ప్రభుత్వంపై పాకిస్థాన్ ప్రతినిధిచేసినఇతరఆరోపణలనుగూడా భారత ప్రతినిధి ఖండించారు.

ఖమ్మం జిల్లాలో రాబిపంట ఉద్యమం

ఖమ్మం, అక్టో 26

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల అనుసరించి రాబిపంట ఉత్పత్తి హెచ్చించుటకు ఖమ్మంజిల్లాలో తగు చర్యలుతీసుకొనబడినవి. జిల్లాప్లానింగ్ ఆఫీసర్ ఎస్. సుబ్బారాయుడు వివిధ ప్లాకుల పర్యటించారు. అధిక వర్షాల వల్ల మధిర తాలూకాలో పెసరు వేరుసెనగకు మరియు కొన్నపంటకు నష్టం కలిగినది.

అంతర్జాతీయ విమాన యాన మహాసభ

ఢిల్లీలో రేపే ప్రారంభం

కొత్తఢిల్లీ, అక్టో 26

అంతర్జాతీయ విమానయాన మహాసభ 14వ వార్షిక సమావేశానికి ప్రధానినెహ్రూ ఢిల్లీలో ఈనెల 27వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు.

ప్రపంచపు వివిధ భాగాల నుండి 250 డెలిగేట్లు ఈ సభకు హాజరవుతున్నారు. జె ఆర్. డి. టాటా అధ్యక్షత వహిస్తారు ఈ సభలకు. ఎయిర్ ఇండియా ఇంటర్ నేషనల్, ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ హోతలుగా వ్యవహరిస్తారు.

నాడు- కమ్యూనిస్టులు- నేడు

[రెండవపేజీ తరువాయి]

ధాన్ని గుర్తించి కమ్యూనిస్టు మనుగుడనుండి బయటబడి భారతాభ్యుదయ సాధనలో తమ వంతు కృషి సలిపి, భారతావనిని సస్యశ్యామలమూ-సుసంపన్నమూ- సుసంఘటితమూ చేయ యువకులను కోరుచున్నాను. వ్యవసాయ కూలీ, తదితర నిరుపేద వర్గాలు కాంగ్రెసు ప్రభుత్వాలు సాధిస్తున్న అభ్యుదయాన్ని గుర్తించి, కమ్యూనిస్టులు చెప్పే మాటలకు మోసపోక తమ తమ సమస్యలను శాంతియుతంగా, సామరస్యంగా కాంగ్రెసు సంఘాలద్వారా పరిష్కరించుకొనవలసినదిగా ప్రార్థిస్తున్నాను. గత చరిత్రను పునరావృత్తం చేయవలదని కమ్యూనిస్టు సోదరులకు నా వినతి. కాంగ్రెసు సాధించి బూనిన నవసామ్యవాద సమాజ స్థాపనా కృషిలో ప్రతి ఒక్కరూ పాల్గొని భారతదేశ దివ్య ప్రతిభ దశదిశలా తెలుగొందింపచేయ ప్రార్థన

విజయవంతమైన 4 వ సంయుక్త వారము

జంటనగరముల ప్రేక్షకులకు తీపివార్త.

ఆర్.ఆర్. పిక్చర్సువారి

కార్తవరాయనికథ

డైరెక్షన్....రామన్న

తారాగణం:- ఎన్. టి. రామారావు, సావిత్రి, గిరిజ, రమణారెడ్డి, బాలసరస్వతి, ముక్కామల, కన్నాంబ, ఇ. వి. సరోజ.

ప్రభాత్ హైద్రాబాద్. | అలంకార్ సికింద్రాబాద్. | లక్ష్మి వరంగల్.

గమనిక:- ప్రేక్షకులు క్రిక్కిరిసి పోవుచుండుటవల్ల సా॥ 2-30 గం॥ మ్యాటిని అటను నవంబర్ 2 వ తేదీ వరకు పొడిగించ బడినది.

కర్నాటక్ ఫిలిమ్స్ విడుదల.

TruPix

20 విజయవంతమైన వారము

శ్రీ పోడక్షన్స్,

మంచి మనసుకు మంచి రోజులు

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, గిరిజ, రాజసులోచన

రీగల్ హైద్రాబాదు. | రాజేశ్వర్ సికింద్రాబాదు.

3 వ వారము: రామాటాకీస్- కొత్తగూడెం. హనుమాన్-రాయ్‌చూర్.

(Cima) రాజశ్రీ పిక్చర్స్ రిలీజ్.

3 వ సంయుక్త వారం;

ఫిలిమ్‌స్థాన్ వారి

* సంస్కార్ *

తా॥ అమిత, అనంత్‌కుమార్, రంజన్, కీ॥ శే॥ యాకుబ్, లీలామిశ్ర. బద్రిప్రసాద్, రణ్‌ధీర్, రాజ్‌కిషోర్.

దిల్‌షాద్ హైద్రాబాద్.

రేడియో సిలోన్ నుండి ఆదివారం ఉ॥ 11-15 గం॥ మరియు గురువారం సా॥ 7-30 గం॥ కథ, పాటలు వినండి.

(Cima) ఫిలిమ్‌స్థాన్ విడుదల.

6 వ సంయుక్త వారము.

మినర్వా మువిటోన్ వారి

* జైలర్ *

తారలు:- సోహరాబ్ మోడి, గీతాబాలి, అభిభట్టాచార్య, దేశిఇరాని, కామినీకౌషల్ మరియు ప్రతిమాదేవి.

ప్యాలెస్ కమల్ హైద్రాబాద్. | అజంతా సికింద్రాబాద్.

(Trupix) సెలెక్టు పిక్చర్స్ సర్క్యూట్ రిలీజ్.

12 వ అద్భుత వారము

విజయవంతముగా నడుచుచున్న ఉత్తమ చిత్రము.

"మధుమతి"

జుమ్‌లుడ్ & ప్యారడైజ్

హైద్రాబాద్. | సికింద్రాబాద్.

ప్రారంభము నుండి తప్పక చూడండి.

రషీద్ మెహతా అండ్ కంపెనీ విడుదల.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము- పబ్లిక్ వర్క్సు శాఖ

చిఫ్ ఇంజనీర్ నోటీసు

పబ్లిక్ వర్క్సు శాఖకు చెందిన రిజిస్టర్డ్ కంట్రాక్టర్ల వద్ద నుండి దిగువ పేర్కొన్న పనిచేయుటకై సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి

వ. నెం.	పని పేరు	కంట్రాక్టు మొత్తం	అగ్రిమెంటు పద్ధతి	చలానా రూపంలో టెండరుతో పాటు పంపవలసిన బయానాధనం
1.	హైద్రాబాదు మల్లేపల్లిలోని సెంట్రల్ గ్రాఫిక్స్ సంస్థలో బే వర్క్‌షాప్ షెడ్డులు రెండునిర్మించుట	రూ 1,48,100	పూర్తి కంట్రాక్టు	రూ. 3575

1. టెండర్లు 12-11-1958 తేదీ బుధవారం సా॥ 3-30 గంటల వరకు స్వీకరించబడును.
2. ది. 12-11-58 తేదీ బుధవారం సా. 4 గంటలకు దిగువ సంతకం చేసిన అధికారిచే టెండర్లు తెరువబడును.
3. రేట్ల షెడ్యూలు, స్పెసిఫికేషన్లు వగైరాలతో సహా టెండరు పత్రములు 3-11-58 నుండి 5-11-58 వరకు యీ రెండు రోజులు సహా ఆఫీసు పనిచేయు రోజులలో, పనిచేయు వేళలలో రు. 11 - 75 న. పై. అక్షరాల పదకొండు రూపాయల డెపాజిట్ అయిదు నయాపైసలు వెలకు విక్రయించబడును. ఈ మొత్తం ఏ పరిస్థితుల్లోనూ ముదరా యివ్వబడదు.
4. ఈ పనియావత్తు 1959 మార్చి 15 వ తేదీ నాటికి పూర్తి కావలెను.
5. ఆదాయం పన్ను, అమ్మకాల పన్నుల క్లియరెన్సు సర్టిఫికెట్లు చూపగల కంట్రాక్టర్లు మాత్రమే టెండరు పంపుటకు అర్హులు.
6. ఈ పని యం. డి. ఆర్. యస్. అనుసరించి జరుగవలెను.

సం. కె. రామస్వామి.

సూపరింటెండింగు ఇంజనీరు, పి డబ్ల్యు. డి. హెడ్ క్వార్టర్స్ సర్కిల్ హైద్రాబాదు-ద.

మినరల్స్ కావలెను

మీ ప్రాంతమునుండి బేరైట్స్, సోప్‌స్టోన్, గ్రాఫైట్, స్టీటైట్ మేగ్నసైట్ మరియు ఇతర అన్ని విధములైన మినరల్స్ కొనదలచియున్నాము.
నమూనాలు, రేట్లు పంపండి:-
మెసర్స్:- ఇండస్ట్రియల్ మినరల్స్ & కెమికల్స్ కం.
125, నారాయణ్‌ధరు వీధి,
బొంబాయి - 3.
ఫోన్: 23675; 71456.
(ఇంగ్లీషులోనే సంప్రదించండి)

దుకాణాలు పని చేయు వేళలు

హైదరాబాద్, అక్టో 25

1951సం॥వు హైదరాబాదు ఎస్టాబ్లిష్‌మెంటు చట్టంలోని 7-1- సెక్షను క్రింద దుకాణాలు తెరచు, మూయు వేళలను ప్రభుత్వం లోగడనే నిర్ణయించింది-దీనిని అందరు దుకాణదారులు పాటించి రాత్రి 9 గంటలకల్లా కొట్లు మూసివేయవలసిందని విజ్ఞప్తి-ఈనియమము హోటళ్ళు, సినిమా హాలులు, రెస్టారెంట్లకు వర్తించదు- ఈ నియమాన్ని ఉల్లంఘించిన యెడల చర్య గైకొనబడుము-

శాస్త్ర సమ్మతమయిన ఖచ్చితమయిన కంటి చికిత్సకు
ఇతర కంటి అవసరాలకు ఆంధ్ర ప్రదేశ్‌లో సుప్రసిద్ధులు

జనతా ఆప్టీషియన్స్

ప్రొప్రయిటరు: డాక్టర్ ఎస్. ఎమ్. లుఖ్మాన్
నిజాంపాహిరోడ్, ఫోన్ నెం. 5141
వారితో సంప్రదించండి
శాఖ: పాత ప్రదర్శనశాల: సుల్తాన్‌బజార్
హైదరాబాద్, ఫోన్ నెం. 5277

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

ప్రకటన

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చేర్‌హోల్డర్ల 37 వ సర్వసభ్య సమావేశము 1958 నవంబర్ 24 తేది సోమవారము సా॥ 4-0 గం॥ కంపెనీ రిజిస్టర్డు కార్యాలయము "మెహర్ మంజిల్" ఖైరతాబాద్ హైదరాబాద్-దక్కన్ నందు జరుపబడి దిగువ విషయములు నిర్వహించబడును.

(1) 1957 డిశంబరు 30 వ తేదిన జరుపబడిన కంపెనీ యొక్క 36 వ సర్వసభ్య సమావేశము యొక్క మినిట్లు ధృవీకరించుట.
(2) డైరెక్టర్ రిపోర్టు మరియు 1957 డిశంబరు 31 తేదితో అంతమయిన సంవత్సరపు అకౌంట్ల ఆడిట్ స్టేట్‌మెంటు పరిశీలించి ఆమోదించుట
(3) డివిడెండ్‌ను ప్రకటించుటకు మంజూరి ఇచ్చుట:
(4) డైరెక్టర్లచే ఇవ్వబడిన విజ్ఞాపములు, దానముల గమనించుట.
(5) (ఎ) 1956 కంపెనీలచట్టము యొక్క 256 (1) & (2) సెక్షనుప్రకారము మరియు కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్సు యొక్క 93 ఆర్టికల్ ప్రకారము విరమించుకొనుచున్న శ్రీ ఎస్. జి. తారాపూర్ స్థానములో డైరెక్టర్ను నియమించుట 1956 కంపెనీల చట్టము యొక్క సెక్షను 281 ప్రకారము సర్వసభ్య సమావేశములో తీర్మానించే 65 సంవత్సరముల వయసువరిమితినుండి రియాయితీ పొంది అర్హులుగా పరిగణింపబడేయెడల తిరిగి ఎన్నికకు అర్హునిగా చేయుట, మరియు అవసరమనిభావించినచో ఈదిగువతీర్మానమును ఆమోదించుట:-

ఈ దిగువ తీర్మానమును అంగీకరించుటకు 1956 కంపెనీలచట్టపు 281 సెక్షను ప్రకారము కోరబడిన ప్రత్యేకనోటీసు కంపెనీచే ఇవ్వబడినది.

"శ్రీ ఎస్. జి తారాపూర్ 65 సంవత్సరముల వయస్సు వచ్చియుండుటచే మామూలుప్రకారము రిటైరుకాబడి తిరిగికంపెనీ డైరెక్టరుగా ఎన్నుకోబడుటకు తీర్మానింపబడినది వీరికి కంపెనీల చట్టపు 280 సెక్షనులో డైరెక్టర్ల కొఱకు నిర్ణయించబడిన వయస్సు పరిమితి వర్తించదని గూడా తీర్మానించబడినదని ఇందు మూలకముగా తెలియజేయనైనది

(బి) దిగువ వారిస్థానే డైరెక్టర్ల నియమించుట;-
(1) శ్రీ ఎమ్. ఆర్. పాట్నీ.
(2) శ్రీ ఆర్. ప్రసాద్.

1956 కంపెనీల చట్టపు 256 (1) & (2) సెక్షను మరియు కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్ యొక్క 93 ఆర్టికల్ నిబంధనల ప్రకారము రిటైరయినవారు తిరిగి అర్హతగలిగియున్న తిరిగి ఎన్నిక అగుటకు నిలబడవచ్చును.

(6) కేంద్రప్రభుత్వముచే నిర్ణయించబడిన ప్రకారము రు. 6000/- మరియు ప్రయాణపు మరియు జేబుఖర్చులు కలిగి పై వర్తమాన ఆర్థిక సంవత్సరమునకు మెసర్స్: ఎస్. బి. బిల్ మోరియా & కంపెనీవారిని ఆడిటర్లుగా నియమించుటకు 619 (2) సెక్షనుప్రకారము కేంద్ర ప్రభుత్వమంజూరి పొందనైనది.
(7) చైర్మన్‌చే ప్రతిపాదింపబడు ఏవైన ఇతర వ్యవహారములైన పరిశీలించుట:-

నోట్:- (1) డివిడెండ్ విషయముకొఱకు కంపెనీ యొక్క ట్రాన్స్‌ఫర్ పుస్తకములు 1958 నవంబర్ 10 తేదీనుండి 24 తేదీ వరకు (రెండు రోజులు కలిపి) మూసియుంచబడును.
(2) డైరెక్టర్ల సిఫారసులబట్టి డివిడెండ్ వారెంట్లు 1958 డిశంబరు 24 తేదీ వరకు అంగీకరించబడును.
(3) వాటాదారులు తమ అడ్రసు మార్పువున్నయెడల వెంటనే కంపెనీకి తెలియజేయవలసినదిగా కోరనైనది,
(4) సభ్యుడు హాజరయి వోటుచేయవచ్చును లేక సభ్యునితరఫున ప్రాక్సినిని నియమించెయెడల అట్టివారు హాజరయి వోటుచేయవచ్చును; అట్టి ప్రాక్సిసభ్యుడయి పుండనవసరములేదు.

బోర్డు అనుమతిన
ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ తరఫున
ఇండస్ట్రీస్ (ఐ ఎఫ్) ఆంధ్రప్రదేశ్
గవర్నమెంటు డిపార్టుమెంటు,
"మెహర్ మంజిల్"
ఖైరతాబాద్: P. O.
హైదరాబాద్-దక్కన్.
17-10-1958.
ఆర్. ద్వారకా ప్రసాద్
సెక్రెటరీలు మరియు ట్రెజరర్లు

అంశము 5 (ఎ) ప్రకారము తీర్మానపు వివరణాత్మకమైన ప్రకటన (1956 కంపెనీల చట్టముయొక్క సెక్షను 173 లో కోరబడిన ప్రకారము)

శ్రీ ఎస్. జి. తారాపూర్ రొటేషన్ ప్రకారం రిటైరై తిరిగి ఎన్నికకు నిలబడుచున్నారు వీరి వయస్సు 65 సంవత్సరాలు కావున 1956 కంపెనీల చట్టపు 281 సెక్షుననుసరించి సర్వసభ్యసమావేశములో కంపెనీ డైరెక్టరుగా వీరి ఎన్నికను ఆమోదించవలసియున్నది.

శ్రీ ఎస్, జి. తారాపూర్ గవర్నమెంటు సూపరింటెండింగ్ ఇంజనీరుగా రిటైరయి 1948 నుండి కంపెనీ డైరెక్టరుగా వుండుటయే గాక 1948 నుండి 1950 వరకు ఆపరేటివ్ డైరెక్టరుగా పనిచేసియుండిరి. వీరు మంచి అనుభవముకలిగియుండి కంపెనీ వ్యవహారములో మంచి నిపుణతను కనబరిచియున్నారు. సర్వసభ్య సమావేశమునందు తీర్మానమును ప్రతిపాదించుటకు ఒక సభ్యుని నుండి 1956 కంపెనీల చట్టపు 281 సెక్షను ననుసరించి కోరబడిన ప్రత్యేక నోటీసు కంపెనీకి అందినది.

Edited Printed and Published by N. Narotham Reddy M.A for the Golkond Publication Ltd at the Golkonda Press Hyderabad (A.P.)

భారతీయరచయితల సమితి

భాగ్యనగర్ శాఖ ప్రారంభోత్సవము

హైదరాబాదు, అక్టో 25

"మీరు చేయవలసినపని చేస్తున్నది. బాల ప్రశంసనీయమయినది. ప్రాచీన వైభవాన్ని మరచి, అభ్యుదయమనే పేరుతో, చలామణి అవుతున్న నేటి సాహిత్యలోకంలో తిరిగి పెద్దగా మార్పులు తీసుకురావడానికి కృషి చెయ్యాలి. ఆంధ్ర రాజధాని నగరంలో విజయదశమి పర్వ దినాన భారతీయ రచయితల సమితిశాఖ ఏర్పడడం బాల శుభ సూచన" అని శ్రీ బోయి భీమన్నగారు పేర్కొన్నారు.

21-10- 1958 విజయదశమీ పర్వదినాన హైదరాబాద్‌లోని బాలాజీ మందిర ప్రాంగణంలో "శ్రీలుపొంగిన జీవగడ్డయి" అను ప్రార్థనాగీతంతో, సమితిశాఖకుప్రారంభోత్సవంజరిగింది.

సమితి కార్యకలాపాలను సభ్యులకు పరిచయంచేస్తూ శ్రీ శ్రీనివాస మూర్తిగారు, డిటెక్టివ్ కథల వంటి చౌకబారు "సాహిత్యాన్ని" విమర్శించి రచయితలు పాఠకులను రంజింపజేయుటకు మాత్రమే కాక జాతీయ దృక్పథాన్ని ప్రతిబింబింపచేసే రచనలకు పూనుకోవలసి ఉన్నదన్నారు-

కథా సాహిత్యాన్ని గురించి వివరీకరిస్తూ "శారద" మాసపత్రికా సంపాదకులు, శ్రీ చంద్రమౌళి వెంకట కృష్ణయ్యగారు, "ఆంగ్లేయులు మన దేశంనుండి వైదొలగినతర్వాత క్రియాత్మక రచనలకలవాటుపడ్డ రచయితలు ఇంకే కథావస్తువు చేతికందక పోగా, సాంసారిక విషయాలు కృత్రిమ ప్రేమ, డిటెక్టివ్ లాంటి విషయాలను తీసికొని, పాశ్చాత్య. అంధానుకరణమునే అభ్యుదయమని భావించే పతనావస్థకు మొగ్గుతున్నాడని వీనితో చాపల్యాన్ని ఆకర్షించటం తప్ప భావి భారత పౌరులకు అవసరమైన విశిష్ట లక్షణముల నిర్మాణం ఏవిధంగానూ కావడంలేదని స్ఫూర్తి దాయకాలైన చారిత్రిక కథల రచనకు మనం పూనుకోవాలని ఆధ్యాత్మిక చింతనకూడా జోప్పించాలని సమాజానికి ప్రయోజనకరమైన రచనలు ఉండాలి" అని అన్నారు.

సమితితో చాలాకాలంగా సంబంధం కలిగిన శ్రీ కోసూరి వెంకేశ్వరరావుగారు సమితిస్థాపనకు పూర్వం వున్న పరిస్థితులను వివరిస్తూ "అధునికంగా 'అభ్యుదయ సాహిత్యం' పేరుతో చలామణి అయ్యేదానిలోని, కల్మషాన్ని కడిగివేయాలనీ, భారతీయ సంస్కృతి ఆధారంగా భారతీయజీవిత లక్ష్యానికి అనురూపంగా నాటికలు, కథానికలు వ్రాయవలసిందని, త్యాగ సేవాభావాలతో పరస్పర సహకారంతో ఇతోధికంగా సమితి కార్యక్రమాల్లో పాల్గొనవలసిందని అన్నారు.

సమితి కార్యక్రమాల రూపు రేఖలను వివరిస్తూ శ్రీ కొవ్వి రెడ్డి జగ్గారావుగారు "రచయితలకు కుతూహలము, దానికితోడుగా అవసరమైన నిర్దిష్ట సాధన సంపత్తి, అందుకనువైన విజ్ఞానము, మూలాధారమైన సుస్పష్టమయిన ఆదర్శం వుండాలని భారతీయ భావాలతో సాహిత్యాన్ని పరిపుష్టంచేయాలని కవితా గోష్ఠులు పండిత పరిషత్తులు, గ్రంథపఠన-విమర్శలాంటి వాటివలనపరస్పర సహకారంతో రచనలనభివృద్ధిచేసికోవాలి" అని ఆయనన్నారు.

శ్రీ వి యస్. మూర్తిరావుగారు మాట్లాడుతూ "రాజకీయ ప్రయోజనాలను తీర్చడానికిమాత్రమే రచనలు సాగించరాదని పండితులు పరస్పర వాదోపవాదాలతో సతమత మౌతున్నారని రచయితలందరు ప్రాచీన గ్రంథాలలోని కథాంశాలను గ్రహించి వర్తమాన పరిస్థితుల కనుగుణంగా రచనలకు పూనుకోవా"లని కోరారు.

శ్రీలక్ష్మీనారాయణగారు రచయితలు తమ జీవిత అవసరాలకై రాజకీయ వాదులకు, పార్టీ ప్రయోజనాలకు అమ్ముడుపోక, శాంతియ దృక్పథంతో రచనలు సాగించాలని రచనలను జీవనవృత్తి కాధారంగాకాక, నిర్దిష్టమైన ధ్యేయసాధనకై సాగించాలని అన్నారు.

భారతీయ రచయితల సమితివంటి సమితి ఏర్పడడం ముదావహం అని సభాధ్యక్షులు శ్రీ బోయి భీమన్నగారు యిలా యిలా తెలిపారు:- "ఇప్పుడు వ్యక్తపరచిన సమితి ఆశయ ఆదర్శాలే నా చిరకాల వాంఛితాలు. కొందరు అభ్యుదయ కవిత్వమనే సాకుతో కృత్రిమ రచనలు సాగిస్తున్నారు. ఉదాహరణకు "కుక్కపిల్ల; అగ్గిపుల్ల, సబ్బుబిళ్ల, హీరోగారూచూడకు దేన్ని-కవిత్వమయమేనోయి అన్నీ" అనే ఇట్టిరచనల అభ్యుదయ కవిత్వమని చాటుతారు పాఠకులోకానికి. నిజానికి యీవిషయాలు ఏమాత్రమనకభ్యుదయము కావు-

మన పూర్వీకులు రామాయణంవంటి పవిత్ర గ్రంథాలలో ఉదుతలను- వానరులనుకూడా కథావస్తువులుగా తీసికొని ఉదాత్తంగా చిత్రించి పాఠకుల హృదయాలను స్పందింపజేస్తూ కావ్యరచన చేశారు. కాని ఆధునికులు "ఉడికీ ఉడకని మెతుకుల వడ్డించి ఇదే మృష్టాన్నంగా భుజించుమంటారు. నేటి రచనలు తారాజువ్వల్లా క్షణికమైన ఆనందాన్ని మాత్రమేకలిగిస్తున్నాయి. వానివలన ప్రయోజనం శూన్యం. పాఠకులలో ఆంగ్ల భాషపై ఉన్నంత వ్యామోహం, శుద్ధమాతృభాషలందు లేదు. సంస్కృత భాషాభ్యసనం తక్కువగా నున్న యీ కాలంలో మనం వేదాల బోధనలను ఆంగ్లభాషద్వారానే గ్రహించుచున్నాము. ఇది మనకు ప్రాప్తించిన దౌర్భాగ్యస్థితి. ఈవిషయములను దృష్టిలో నుంచుకొని, భారతీయ సంస్కృతిని స్ఫూర్తిదాయకంగా గ్రహించి భారతీయ రచయితల సమితి తమ రచనలద్వారా సమాజానికి చక్కని సేవచేయగలదని" ఆశిస్తున్నాను.

తరువాత శ్రీ భీమన్నగారు తాము వ్రాసిన "శరత్ సరస్వతి" అను గేయాన్ని భావ్యంగా గానం చేశారు. శ్రీ చంద్రమౌళి వెంకట కృష్ణగారు కన్వీనరుగా శ్రీయుతులు కోసూరి వెంకటేశ్వరరావు, శ్రీనివాసమూర్తి, కొవ్విరెడ్డి జగ్గారావు, బంగారు లక్ష్మణగార్లు సభ్యులుగాను ఒక అడ్‌హాక్ కమిటీ ఏర్పాటైంది.



వర్జీనియాలో జార్జి వాషింగ్టన్ నివసించిన గృహాన్ని భారత ఆర్థికమంత్రి శ్రీ మురార్జిదేశాయ్ సందర్శించినప్పుడు, అమెరికన్ బాలలు ఇద్దరు పాటలు పాడుతున్నారు. ఆయనకు కుడిప్రక్కన ఉన్నవారు అమెరికాలో ఇండియా చార్జ్‌డి. ఎఫెయిర్సు శ్రీ హరీశ్వర్ దయాళ్.

పాక్ మంత్రివర్గ ప్రమాణ స్వీకారం వాయిదా

రాజ్యాంగం అమలులో లేనందువల్ల ఏర్పడిన పేచీకారణంగా

కరాచి, అక్టో 26

గతరాత్రి ప్రమాణ స్వీకారం చేయవలసిన పాక్ నూతన మంత్రిమండలి ఆవిధంగా చేయలేకపోయినదని దీనికి కొన్ని సాంకేతిక ఇబ్బందులు కారణమైనవి. పాకిస్థాన్ రాజ్యాంగం రద్దుచేయబడినందున ఈ నూతన మంత్రిమండలి దేనిపట్ల విశ్వాసాన్ని ప్రకటిస్తూ ప్రమాణ స్వీకారం చేయాలన్న ప్రశ్న ఏర్పడినది. యిప్పుడు ఈ అంశం న్యాయశాఖకు నిపుణులకు నివేదింపబడినది.

పాకిస్థాను ఛీఫ్ మార్షల్‌లా అడ్మినిస్ట్రేటర్ జనరల్ ఆయూబ్ ఖాన్ విదేశీ నాణెములున్నవారందరూ వెంటనే సమీప బ్యాంకులో జమకట్టించాలని ఒక ఉత్తర్వు జారీచేశారు.

ఇప్పుడుఆవిధంగాబ్యాంకులోవిదేశీ కరెన్సీనిజమకట్టినివారిపైకఠినచర్యలు తీసుకోబడగలవని హెచ్చరించనైనది-లైసెన్సులు లేకుండా ఆయుధాలు ఉంచుకొన్న వాడు తమ ఆయుధాల ప్రభుత్వానికి అప్పగించవలెనని చేయబడిన ఉత్తర్వులో సూచింపబడిన తేదీ పూర్తికావస్తున్న కొద్దీ అసంఖ్యాకంగా ఆయుధాలు పోలీసు స్టేషనులలో జమకట్టించ బడుచున్నవి- ఇట్టిఆయుధాలు క్వెట్టాలో ఎక్కువగా పట్టుబడుచున్నవట-

.....

రష్యాతో కొత్త వాణిజ్య ఒప్పందం

మాస్కోలో చర్చలు ప్రారంభం

హైద్రాబాద్, అక్టో 26

నిన్న మాస్కోకు చేరిన భారత అధికార వాణిజ్య ప్రతినిధి వర్గం రష్యన్ వాణిజ్య మంత్రాలయ అధికారులతో సంప్రదింపులు ప్రారంభించినది. కొత్త వాణిజ్య ఒప్పందాన్ని గూర్చి ఈ సంప్రదింపులు జరుగుచున్నాయి. ప్రస్తుతం రెండు దేశాల మధ్యగల వాణిజ్య ఒప్పందం ఈడిసెంబర్‌తో ఆఖరవుతుంది. భారతప్రతినిధివర్గానికి కె. బి. లాల్ నాయకుడు.

బొంబాయి రాష్ట్రానికి ఒకే పి. సి. సి.

(1 వ పేజీ తరువాయి)

పేర్కొనారు. ఒకవంక పార్లమెంటు నిర్ణయం జాయమంటూ, మరోవంక ఏదీ శాశ్వత పరిష్కారం కాదని శ్రీ పాటిల్ అన్నందుకు శ్రీ హనుమంతయ్య విమర్శిస్తూ ఇలాంటి సందిగ్ధ ప్రకటనలుండరాదన్నారు. బొంబాయి సహకారమంత్రి శ్రీ టి. ఎస్. భద్రేకూడా సవరణను బలపరిచారు.

ప్రధానినెహ్రూ ప్రసంగం

చర్చలో జోక్యం కలిపించుకొని ప్రధాని శ్రీ నెహ్రూ గత రెండేళ్ళ ద్విభాషా బొంబాయి రాష్ట్ర అస్తిత్వం పార్లమెంటు నిర్ణయం సక్రమమైనదేనని ఋజువు పరచిందన్నారు. అసలు సమస్యనుపరిలి సత్యాగ్రహము పేరుతో కొన్నిచోట్ల జరిగిన ఆందోళన వాయన నిరసించారు. ఇది సత్యాగ్రహ పదాన్ని దుర్వినియోగం చేయడమే కాక సక్రమాలోచననునిరోధించడం కూడానని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. ప్రమాదస్థాయిలో ఫాసిస్టు పద్ధతిని అసభ్యత ప్రదర్శించబడితే మట్టుకు తాను దాన్ని నిరోధించి తీరుతానని ప్రధాని ప్రకటించారు పార్లమెంటులో మూడు యూనిట్ల ఏర్పాటు ప్రతిపాదన చర్చకు రానుండగా పలువురు ద్విభాషా బొంబాయి రాష్ట్రాన్ని కోరుతూ మెమోరాండం ఇచ్చారు. ప్రజాసోషలిస్టు పార్టీవారు కావించిన యీ సూచన నాకు అంగీకార యోగ్యంగా ఉంది. అంతమాత్రాన కాంగ్రెసు పార్టీవారికి ఏమీ ఆదేశం ఇవ్వబడలేదు. తుదకది ఆమోదింపబడింది. లోకసభలోని అన్ని వర్గాలూ ఏకాభిప్రాయానికి వచ్చిన తరువాతనే ఇదిజరిగిందని శ్రీ నెహ్రూ వివరించారు ఇలా ప్రజాస్వామ్య పద్ధతిన తీసుకున్న నిర్ణయాన్ని మార్చడానికి ప్రజాస్వామ్య పద్ధతుల్నే విని యోగిద్దాం. ప్రజాస్వామ్య పద్ధతిని నాప్రభుత్వాన్ని తొలగ ద్రోసివానేనేమి బాధపడను అని ప్రధాని నెహ్రూ వెల్లడించారు. ఆయన హింసా ప్రవృత్తిని తీవ్రంగా విమర్శించారు ఈనాటికీ బొంబాయి రాష్ట్రంలో మహారాష్ట్రికు అధిక ప్రాధాన్యం ఉంది, వారు కోరినదానికన్న ఎక్కువ లభించిందంటాను అని ఆయన ప్రస్తావిస్తూ యీనాడు ఒక్క బొంబాయి రాష్ట్రంలోనే కాక యావద్దేశంలో హార్దిక విలీకరణమే మనలక్ష్యం అని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

(యు. పి. ఐ)

ఎ-ఐ-సి-సి- సమావేశాల పరిసమాప్తి

[1 వ పేజీ తరువాయి]

ప్లానింగ్ మంత్రి శ్రీ వి. వి. రాజు తెలుగులో ప్రసంగించబోగా కొందరు హిందూస్థానీలో మాట్లాడాల్సిందిగా ఆందోళన చేశారు. అప్పుడు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఢేబర్ జోక్యంచేసుకొని 'ఆసభను నేనునిర్వహించుచున్నాను. నా ఆదేశముపై శ్రీ వి- వి- రాజు తెలుగు భాషలో ప్రసంగిస్తారు' అని స్పష్టముచేసిన పిమ్మట నిశ్శబ్ద స్థితి ఏర్పడింది- శ్రీ రాజు కాంగ్రెసు సంస్థలో యువకులు అధిక సంఖ్యలోచేరి శక్తిమంతముగా చేయాలనీ, భారతదేశ ప్రజాస్వామ్య భవిష్యత్తు కాంగ్రెసు సంస్థ సాష్టవంపైననే ఆధారపడి ఉన్నదనీ అన్నారు.

ప్రపంచ శాంతికొరకు ఐక్యత అవసరమనీ ఇది శాస్త్రయుగము కావున పరమాణువుశక్తిని తెలిసికోవాలంటే ధనము శక్తి కావలెననీ అమెరికాగాని, రష్యాగాని శాంతి సుస్థిరతలు ఉండాలనే, ఇండియాకు సహాయము చేస్తున్నాయనీ శ్రీ వి-వి- రాజు పేర్కొన్నారు. ఇతర దేశాలలో కనీస వేతనము రు. 400, రు. 500 లు ఉంది. దీనినిబట్టి మన ఇండియా యెంత వెనుకబడినదోస్పష్టమౌతున్నది. మనది పేదదేశము. 80 యేళ్ళ క్రితం గాంధీ మహాత్ముడు చాటిన సత్యములు ప్రతి భారతీయుని హృదయములో నాటిపోయి, ప్రతిరక్త బిందువులో ఇమిడిపోయినవి ఈ స్ఫూర్తితోనే ఎల్లరూ పనిచేయాలి అని ఆయన కోరారు.

మూడు తీర్మానాలను నేడుఅంగీకరించిన అనంతరం ఎ-ఐ-సి-సి చర్చలు ముగిశాయి. శ్రీ కమలాపతి త్రిపాఠీ కూడా వందన సమర్పణం చేశారు. జాతీయగీతాలాపన జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రార్థన ఫలించి వర్షమువల్ల అంతరాయము లేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగిన సభల్లో వలంటీర్లు పోలీసులు అతిచాకచక్యముతో సౌజన్యముతో తమ కర్తవ్యములను నిర్వర్తించారు. ఎ-ఐ-సి-సి సెషనులో "పాగ త్రాగ రాదు" అను సూచనలు లేకపోవుటచే కాబోలు స్వేచ్ఛగా పెండాలునందు పొగ త్రాగడం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమముల నిర్వహణకు గాంధీభవనం ఆడిటోరియం చాలలేదు. అక్కడి ఏర్పాట్లు అసంతృప్తిని కలిగించాయి. లక్షలాది రూపాయలతో నిర్మింపబడిన ఆ ఆడిటోరియములో ఎలక్ట్రిక్ పంకాలు లేకపోవడం ఆశ్చర్యాన్నే కల్గించింది. ప్రకాశంనగర్ పేరు పెట్టి, ప్రకాశం చిత్రపటమైన అలంకరింపబడకుండుట శోచనీయమ.

మహబూబాబాద్ వార్తలు

రబ్బీపంట హెచ్చింపుకై

విత్తనాల పంపకం

(స్వ. వి.)

వరంగల్, అక్టోబర్ 25

రబ్బీ ప్రొడక్షన్ స్కీము క్రింద మహబూబుఆబాద్ కమ్యూనిటి బ్లాక్ డెవలప్‌మెంటు అధికారుల ఆధ్వర్యములో 110 మణుగుల విత్తనములు 89 మణుగులు అగ్రికల్చరల్ డిపార్టుమెంటుద్వారా మరియు 80మణుగులు ఎక్స్‌ఛేంజ్ పూర్వకముగా రైతులకు సప్లయి చేయబడినవి. 1400 పాండ్ల డష్టింగ్ సల్ఫర్ కూడా రైతులకు సప్లయి చేయబడినట్లు తెల్పబడుతూన్నది. ఇది "స్మత్" అనేరోగాన్ని కంట్రోలుచేయుటకు సప్లయిచేయబడింది

పదయాత్ర సందర్భంగా శ్రీ రావూరి వీరయ్యగారు (జిల్లాకు సమితి అధ్యక్షులు) మహబూబాబాద్‌లోగల హరిజనవాడను సందర్శించారు. వారి పరిస్థితిని తెల్సుకొని అక్కడ రోడ్డు సరిగా లేనందువలన జిల్లాసమితిఫండు నుండి ఒక అప్రోచ్ రోడు నిర్మించుటకు వెంటనే డబ్బును మంజూరినిచేసినారు. గుమ్మునూరుకూడా వెళ్ళి అచ్చటి పరిస్థితులను కూడా తెలుసుకొన్నారు. వారి వెంట వైద్యసాధ రెడ్డి (బ్లాక్ ఆఫీసరు) గారు కూడా కలరు

కోమానుట తాలూకా మునిసిపల్ మెజస్ట్రేటు శ్రీ యం- కృష్ణమోహనరావుగారు, పబ్లిక్ సర్వెంటును అవమానపరచినారనే నేరంపై ఇంద్రకంటి ముత్తయ్య మరియు అయిదుగురికి మూడు మాసాల కఠిన శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు-

గత సంవత్సరంనవంబర్ మాసంలో డోర్నకల్లు ఎక్సైజు సబ్‌ఇన్‌స్పెక్టర్ చట్ట విరుద్ధమైన సారాయి బట్టీను పట్టుకొనుటకు వెళ్లగా నిందితులు అవమానపరచినట్లు ప్రాసిక్యూషన్ వారు పేర్కొన్నారు- 353 ఐ-పి-సి-క్రింద కేసు పెట్టబడి శిక్ష ఇవ్వబడింది-

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ నూకలరామచంద్రారెడ్డిగారు డోర్నకల్లులో శిశువుల పార్కుకు ప్రారంభోత్సవంచేసినారు- యీ పార్కును బ్లాకు సమితివారు నిర్మించారు- యీ సందర్భంలో మాట్లాడుతూ బ్లాకు అధికారులు- ప్రజలు కలిసి కట్టుగా పని చేయాలని కోరినారు- గ్రామాల అభివృద్ధికి అంతాకలిసి పనిచేయాలని కూడా వారన్నారు- యీ సమావేశానికి జి- వెంకటరెడ్డిగారు అధ్యక్షత వహించారు-

బసవమల్లయ్య మరియు ముగ్గురిని మహబూబుఆబాద్ పోలీసులు గతకొద్ది రోజుల క్రితం అరెస్టు గావించిరి- యీ అరెస్టుకు గలకారణములు వీరు కొమ్మినబోయిన మల్లయ్యతో నేవానిని హత్య గావించినారట- పోలీసువారు యీ నలుగురిపై చార్జిషీటు కోర్టులో దాఖలు చేసిరి.

మహబూబాబాద్ బ్లాక్ ప్రాంతములో యింతవరకు 82 వయోజన పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు తెల్పబడుతూన్నది-

గాంధి జయంతి సందర్భంగా 15 వయోజన పాఠశాలలు తెరువబడినట్లు అధికారవార్త- ఒకకమ్యూనిటిలైబ్రరిని కూడా తెరువనున్నట్లు తెలువబడుతూన్నది- మొత్తంబ్లాక్‌గ్రామాలలో వయోజన విద్యా కేంద్రాలు తెరువబడినట్లేనని భావించబడుతూన్నది-

విజయదశమి ఉత్సవాలు యీ సంవత్సరం చాలా విజయవంతంగాజరువబడినవి- స్థానికఆర్యసమాజం ఆధ్వర్యములో శ్రీ వీరభద్రయ్యగారు, అశ్వారోహణ చేసినారు- ఓం పతాకమును ఊరేగింపుగా తీసుకొని వెళ్ళినారు- ఏ విధమైన అల్లరులులేకుండా శాంతియుతంగా ఉత్సవాలు జరువబడినవి- భద్రకాళి నవరాత్రి ఉత్సవాలు యీసంవత్సరము ప్రత్యేకంగా జరువబడి అందు వేల సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు-

యీరోజు ఉదయరాజు రాధాకృష్ణరావుమరియు చిరంజీవి॥ రమణమ్మగారల వివాహము పెద్దాపురంలో జరువబడింది- యిది సంస్కరణవివాహము. బరుడు బ్రాహ్మణ కుటుంబములోని వాడు, వధువు కమ్మకుటుంబీకురాలు.

నిరాయుధీకరణ సమస్య

సమితి సంఘాన్ని విస్తృతం చేయాలని ఇండియా యుగోస్లావియాలు

న్యూయార్క్, అక్టోబర్ 26

ఇండియా, యుగోస్లావియాలు సమష్టిగా నిరాయుధీకరణను గూర్చి ప్రతిపాదించిన రెండు తీర్మానాలు నిన్న సమితి రాజకీయ సంఘంలో చర్చకు వచ్చినవి.

ఇందలి మొదటి తీర్మానం సమితి నిరాయుధీకరణ సంఘంలో సంయుక్త రాజ్యసమితియొక్క 81 సభ్యత్వ రాజ్యాలు ఉండాలని కోరుచున్నది. రెండవ తీర్మానం జనివాలో నిరాయుధీకరణ చర్చలు ప్రారంభం కాకముందే అణ్వాయుధ పరీక్షలు ఆపవలెనని అభ్యర్థిస్తున్నది.

ఈ తీర్మానాలపై భారత ప్రతినిధి ఆర్థర్ లాల్ మాట్లాడుతూ కొన్ని రాజ్యాలు నిరాయుధీకరణ చర్చలలో విఫలతను పొందిన, చూస్తూ ప్రపంచ రాజ్యాలు ఊరకొనలేవని అణ్వాయుధములవల్ల ప్రపంచ ప్రజలలో నిస్పృహ, భయం పెరుగుచున్నవనీఅన్నారు. నిరాయుధీకరణ సంఘాన్ని విస్తృతం చేసిన ప అంశాలపై గూడా ఒప్పందానికి రావడం కష్టతరం కాగలదని కొందరు చేస్తున్న వాదనపై వీరు అట్టి వాదనలో యథార్థంలేదని అవసరమైనచో నిరాయుధీకరణ సంఘం వివిధ ఉపసంఘాల ఏర్పరచి ఆయా అంశాల పరిశీలింపచేసి సమస్యను పరిష్కరింపవచ్చునని అన్నారు.

రష్యాకు ఐక్య విజ్ఞప్తి

వాషింగ్‌టన్, అక్టో 26

అక్టోబర్ 41 నుండి ప్రారంభమయ్యే అణు ఆయుధపరీక్షల నిలుపుదలలో పశ్చిమ రాజ్యాలతో కలువవలసినదిగా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ సోవియట్ యూనియన్‌కు విజ్ఞప్తి చేశారు.

ఓబ్లాలో యంత్రపు భాగాలఉత్పత్తి

పశ్చిమ జర్మనీ సాయంతో కేంద్రస్థాపన

న్యూఢిల్లీ, అక్టోబరు 26

ఢిల్లీకి సమీపంలోగల ఓబ్లాలో చిన్న తరహా పరిశ్రమలకు పనికి వచ్చే యంత్రపు విడిభాగాలఉత్పత్తికిమరియు ఈ రంగంలో శిక్షణ ఇవ్వడానికి ఒక కేంద్రాన్ని స్థాపించుటకు భారత మరియు పశ్చిమ జర్మనీ ప్రభుత్వాల మధ్య ఒక ఒప్పందం కుదిరినది.

ఈ కేంద్ర స్థాపనకు పశ్చిమ జర్మనీ 5.5 మిలియన్ మార్కులవరకు ఖర్చు చేయగలదు ఇందు 3.5 మిలియన్ మార్కుల విలువగల యంత్రసామగ్రే ఉండగలదు. పన్నెండు విభాగాలలో ఈ కేంద్రం ఆరునెలలకు 250 మందికి చొప్పున శిక్షణను ఇవ్వగలదు-

....

రష్యాకు ఐక్య విజ్ఞప్తి

వాషింగ్‌టన్, అక్టో 26

అక్టోబర్ 41 నుండి ప్రారంభమయ్యే అణు ఆయుధపరీక్షల నిలుపుదలలో పశ్చిమ రాజ్యాలతో కలువవలసినదిగా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ సోవియట్ యూనియన్‌కు విజ్ఞప్తి చేశారు.

31-10-58 (శుక్రవారం) మహత్తరమైన విడుదల